వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
శుక్రవారం 22, సెప్టెంబర్ , 2023 16 పేజీలు

## వెనుకబడిన కులాలకు సీఎం కేసీఆర్ చేయూత



16లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## మంత్రి ఇంటిని ముట్టడించిన
# అంగన్‌వాడీలు





2లో..

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్: సమస్యలకు పరిష్కారం చూపించ కుండానే సమ్మెను విరమించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చేసిన వ్యాఖలపై అంగన్‌వాడి టీచర్స్, అంగన్‌వాడీ హెల్పర్స్ మంత్రి తీరుపై భగ్గుమన్నారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చెయ్యడంతోపాటు గురువారం జిల్లాకేంద్రంలో ఉన్న మంత్రి ఇంటిని చుట్టిముట్టారు.

## పరకాలలో ఫైరింగ్
# కలకలం



2లో..

పరకాల, ప్రభాతవార్త : హన్మకొండ జిల్లా పరకాలలో ఫైరింగ్ కలకలం రేపింది. అధికార పార్టీకి చెందిన బిల్డర్ తిరుపతిరెడ్డి లైసెన్స్ తుపాకితో గాల్లోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. ఐదురోజుల క్రితం కాల్పుల ఘటన జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తిరుపతిరెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు తుపాకీని సీజ్ చేశారు. కాల్పుల ఘటనపై పోలీసులు దర్యాప్తుచేపట్టారు.

## మహాజాతరకు
# పకడ్బందీ పనులు



8లో..

- జాతర విజయవంతానికి అందరూ సహకరించాలి
- ఇంకేమైన సమస్యలు ఉంటే వచ్చే సమీక్షలో చెప్పండి
- జాతర పరిసరాల్లో పరిశీలన చేసిన పనులు
- మేడారం అబివృద్ధికి సీఎం కృతనిశ్చయతో ఉన్నారు
- సమీక్షా సమావేశంలో అన్ని శాఖలు అధికారులకు వెల్లడి
- మంత్రి సత్యవతిరాథోడ్, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

మేడారం, ప్రభాతవార్త : వచ్చే ఏడాడి నిర్వహించే మహాజాతరకు పనులు పకడ్బదీగా చేస్తారని ఎలాంటి లోటుపాట్లు లేకుండా జరుగుతుందని జిల్లా ఇంచార్జ్ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మేడారంలోని ఐసీడీఎస్ క్యాంపు కార్యాలయంలో సర్పంచ్ చిడెం బాబురావు అధ్యక్షతన జాతరపై సమీక్ష జరిగింది. మొదటగా ఆర్టీసీ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ, పోలీసు శాఖ అధికారులు చేపట్టబోయే పనులను మంత్రుల దృష్టికి తెచ్చారు.

## ప్రతి రైతు రుణమాఫీ పొందేవిధంగా ప్రభుత్వం పనిచేస్తుంది



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ: రైతులు ఎలాంటి ఇబ్బంది పడకూడదని ప్రతీ రైతు రుణమాఫీ పొందేవిధంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జనగామ కలెక్టర్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్‌హాల్ సంబంధిత అధికారులతో రైతు రుణమాఫీ గురించి సమావేశం ఏర్పాటు చేశారు.



16లో..

## భీమునిపాదం వద్ద అటవీశాఖ ఉన్నతస్థాయి సమావేశం

గూడూరు, ప్రభాతవార్త మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ అటవీ ప్రాంతంలో ఉన్న భీమునిపాదం ప్రాంతం గురువారం అటవీ అధికారుల ఉన్నతస్థాయి సమావేశానికి వేదికగా మారింది.

# ఆగిన ఆసరా..



2లో..

- పట్టించుకోరా అని బాధితుల వ్యధ
- ఆరా తీస్తే అసలు సమస్య వెలుగులోకి
- బాధితుల గోసపై అధికారులు దృష్టి పెట్టాలి

# మంత్రి ఇంటిని ముట్టడించిన అంగన్‌వాడీలు

(మొదటి పేజీ తరువాయి..)

గేటు తీసుకుని లోపలకు పోవడానికి అంగన్‌వాడి ఉద్యోగులు చేసిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకోవడంతో ఇంటి ముందు బైఠాయించి రోడ్డుపై దర్నా చేపట్టి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. కొందరు ఉద్దేశ పూర్వకంగానే రాజకీయ లబ్ధికోసమే అంగన్‌వాడీలను తప్పుదోవ పట్టిస్తున్నారని మంత్రి అనడంపై అంగన్‌వాడీలు అభ్యంతరం వ్యక్తం చెయ్యడంతో పాటు తెలంగాణ ఉద్యమంలో మాపాత్రను మర్చిపొయారా అని ప్రశ్నించారు. సమస్య ఒక చోట ఉంటే సంబందంలేని విషయాలను ముందుకు తెచ్చి కార్మికులను బలహీన పర్చడం కోసమే మంత్రి ఇలాంటి మాటలు అంటున్నారని ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ది ఉన్నా, వెంటనే గుర్తింపుపొందిన సంఘాలతో చర్చలు జరిపి పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తుందని ఇదే పద్దతి కొనసాగిస్తే తమ పోరాట రూపాలు కూడా మారుతాయని గతంలో ఇలాగే చంద్రబాబు ప్రభుత్వం హయంలో ఛలో హైదరాబాద్ పిలులో బాగంగా వెళ్లితే కార్మికులను గుర్రాలతో తొక్కించి లాఠీచార్జీ వాటర్ ట్యాకర్లతో కొట్టించిన ప్రభుత్వంకు ఏమైందో గుర్తుచేస్తున్నామని తమ పట్ల మొండిగా వ్యవహరిస్తే తాము అందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. 11రోజులుగా సమ్మేచేస్తున్న తమను ఎందుకు చర్చలకు పిలవడంలేదో చెప్పాలని అన్నారు. 48సంవత్సరాలుగా ఐసిడిఎస్‌లో పేద ప్రజలకు సేవలు చేస్తున్న మాకు కనీసవేతనం అమలు చెయ్యడంలేదని అవేదనవ్యక్తం చేస్తూ ఇందుకేనా తెలంగాణ తెచ్చుకుందని అన్నారు. తెలంగాణ వస్తే మా బతుకుల్లో వెలుగులు నిండుతాయని అనుకుంటే అందుకు బిన్నంగా మారిందని అన్నారు. అంగన్‌వాడి టీచర్లకు ,హెల్పర్లకు కనీసవేతనం 26వేలు ఇవ్వాలని జెఎసి సంఘాలతో చర్చలు జరిపితమ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ముట్టడి దర్నా కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు .జెఎసి, అంగన్‌వాడి, హెల్పర్ల నేతలు విజయ్‌సారధి, కుంట ఉపేందర్ అకులరాజు, రేశపెల్లినవీన్, బెస్తసంపూర్ణ, గుగులోత్ సరోజ, తిరుపతమ్మ, స్వరూప, రఫియా, శైలజ, రజియా, వరలక్ష్మి, మరియా, లక్ష్మినరసమ్మ, ఎల్లమ్మ, బానోత్ లలిత సౌమ్యతదితరలు పాల్గోన్నారు.

# పరకాలలో ఫైరింగ్ కలకలం

(మొదటి పేజీ తరువాయి..)

నిందితుడు లైసెన్స్ తుపాకీతో సంవత్సరీకం ఫంక్షన్‌లో కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడానికి గాలిలోకి కాల్పులు జరిపాడని సిఐ వెంకటరత్నం వెల్లడించారు. నిందితున్ని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించిందని స్పష్టం చేశారు.

# ఆగిన ఆసరా..

**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :**

మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో ఆసరా పెన్షన్ అందక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఆర్థికంగా ఆసరా లేక ఇబ్బంది పడుతున్నారు. లబ్ధిదారులకు కొన్ని సంవత్సరాల నుండి పెన్షన్ వస్తూనే అర్ధాంతరంగా ఆసరా పెన్షన్ ఆగిపోయినాయి. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ అందడం లేదు. దీంతో మళ్ళీ ఆసరా పెన్షన్ కొరకు ఆసరా లబ్ధిదారులు మండల పరిషత్ కార్యాలయం చుట్టూ తిరిగి ధరఖాస్తు రూపంలో తెలియజేసినప్పటికి ఫలితం లేకుండా పోయిందని, ఆసరా పెన్షన్ లబ్ధిదారులు తన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే దీనితో పాటు మండలంలో అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, కొత్తగా ఆసరా పెన్షన్ కొరకు ధరఖాస్తు చేసుకున్నారు. ఈ ఆసరా లబ్ధిదారులకు కూడా ఇప్పటి వరకు ఆసరా పెన్షన్ మంజూరు కాకపోవడంతో వారికి ఆసరా లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. కాబట్టి ఇప్పటికైనా జిల్లా అధికారులు ఆగిపోయిన ఆసరా పెన్షన్ లబ్ధిదారులను గుర్తించి ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఆగిన ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు మళ్ళీ వచ్చేలా చర్యలు చేపట్టాలని లబ్ధిదారులు తమ గోడును వెల్లబుచ్చుతున్నారు.



**-తాటి ధనలక్ష్మి దివ్యాంగురాలు ... బుట్టాయిగూడెం**

నాకు గతంలో పెన్షన్ వస్తూ ఉండేది. నాలుగు సంవత్సరాల క్రితం ఆసరా పెన్షన్ ఆగిపోయింది. గ్రామపంచాయతీ అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు ఆసరా పెన్షన్ ఆగిపోయిందని, ధరఖాస్తు రూపంలో తన బాధను తెలియజేసినప్పటికి నా సమస్యపై ఎవ్వరూ పట్టించుకోలేదు. నాకు ముందు వెనుక ఎవ్వరూ లేరు. పెన్షన్ రావడం లేదు. నాకు ఆసరా లేక ఇబ్బంది పడుతున్నాను. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు, స్పందించి నాకు ఆసరా పెన్షన్ ఇప్పించాలని వేడుకుంటున్నాను.

**కన్నాయిగూడెం ఎంపీడీవో ఫణిచంద్ర**

ఆసరా పెన్షన్‌దారులు మూడు నెలలు ఆసరా పెన్షన్ తీసుకోకుంటే పెన్షన్ ఆగిపోతుంది. మండలంలో ఇలాంటి సమస్య ఉన్నట్లు నా దృష్టికి రాలేదు. ఒకవేళ గ్రామపంచాయతీల్లో పెన్షన్ వస్తూ మధ్యలో ఆగిపోయిన ఆసరా లబ్ధిదారులు ఉంటే గ్రామపంచాయతీ కార్యదర్శికి ధరఖాస్తు ఇవ్వాలి. ఈ సమస్యను ఆర్‌డీఏ అధికారుల, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళి పరిష్కారానికి కృషి చేస్తా.

# కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# 80 సంవత్సరాలు పైబడిన ఓటరు వివరాల మార్కింగ్ చేయాలి

**భద్రాచలం, ప్రభాతవార్త :**

80సంవత్సరాలు పైబడిన ఓటరు వివరాల మార్కింగ్ చేయాలని సంబంధిత తహాల్దారులు ఎంపీడీఓలు సిడిపిఓలు 110 ఎస్‌టి పినపాక నియోజకవర్గం ఈ ఆర్వో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం ఐటిడిఎ కాన్ఫరెన్స్ హాల్ పినపాక నియోజకవర్గంలోని తాసిల్దార్‌లో ఎంపీడీవోలు సిడిపివోలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన వారికి సూచనలు ఇస్తూ 80సంవత్సరాలు దాటిన పిడబ్ల్యూడి పెన్షనర్స్ పేర్లు ఓటర్ లిస్టులో మార్కింగ్ చేయాలని ఈ జాబితా పై ప్రత్యేక శ్రద్ధ పంచాయితీ సెక్రటరీలు బిఎల్వోలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే సిడిపిఓలు ప్రత్యేకంగా తెలియజేయునది ఎమనగా 40శాతం నుండి పిడబ్ల్యూడి పర్సన్ అండ్ 80శాతం పర్సన్స్ లిస్టు ఎంపీడీవోలు తాసిల్దార్లను సంప్రదించి అందరూ కలిసి సమన్వయంతో ప్రత్యేక నిర్ణయాలు తీసుకొని జాబితా తయారు చేయాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులపై శాఖపరిమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎలక్షన్ నయాబ్ తాసిల్దార్ నాగరాజు ఏ ఈ ఆర్ వో రాఘవరెడ్డి సిబ్బంది రామ్ నాయక్‌పాల్గొన్నారు.

# సాదు కుంటారో.. చంపుకుంటారో మీ చేతుల్లోనే ఉంది

**-మంత్రి పువ్వాడ**

**-రూ.2.95 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

అత్యంత దుర్భరమైన పరిస్థితుల నుండి నేడు ఖమ్మం నగరం అభివృద్ధిలో ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని ఇంతటి అభివృద్ధి సాధించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, నన్ను సాదుకుంటారో.. సంపుకుంటారో మీ చేతుల్లోనే ఉందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని పలు డివిజన్‌లలో రూ. 2.95 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఖమ్మం నగరం 19వ డివిజన్ నందు ఎస్‌డీఎఫ్ నిధులు రూ. 90లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 16వ డివిజన్ నందు ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ. 70లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ. 50లక్షలు సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 14వ డివిజన్‌లో ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ. 85లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకప్పుడు ఖమ్మం నగరం మురికి కూపంలా ఉండేదని, సరైన రోడ్డు వ్యవస్థ, మురుగు వ్యవస్థ, త్రాగునీటి కొరత, అభివృద్ధి ప్రణాళిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన సంఘటనలు గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి కేవలం ఖమ్మం అభివృద్ధిపై ఒక ప్రణాళికతో, చిత్తశుద్ధితో పని చేసి ఒక రుపుకు తీసుకొచ్చామని అన్నారు. ఈనెల 30వ తేదీన ఖమ్మంకు మంత్రి కేటీఆర్ రానున్నారని, రూ. 1200కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఖమ్మం ఎవడో గ్యారెంటి కార్డులు ఇస్తాం అంటారు అని, దాన్ని నమ్ముకుంటే మనం మళ్ళీ పాత రోజులు చవి చూడాల్సి వస్తుందని, మన గ్యారెంటి కార్డ్ బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. మనకి ఎవరి గ్యారెంటీ అక్కర్లేదని, మనకు ఇప్పుడు ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ చాలు అని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే ఇంతకు రెండింతలు మరింత అభివృద్ధి నగర ప్రజలు చూస్తారని, వందల కోట్లు ప్రభుత్వం నుండి తీసుకువచ్చి అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్‌లు చామకూరి వెంకన్న, మేడారపు వెంకటేశ్వర్లు, కురాకుల వలరాజ్, దండా జ్యోతి రెడ్డి, మున్సిపల్ ఎంఈ కృష్ణలాల్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, నాయకులు ఆర్‌జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, దేవబక్తుని కిషోర్‌బాబు, కొల్లు పద్మ, బిచ్చాల తిరుమలరావు, పరమేశ్ పాల్గొన్నారు.

# ఫోన్‌కి వచ్చే ఎమర్జెన్సీ అలర్ట్ మెసేజ్‌పై ఆందోళన వద్దు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

విపత్తుల నుంచి కాపాడటానికి ట్రయల్ టెస్ట్ ద్వారా ఎమర్జెన్సీ అలర్ట్ మెసేజ్ ఫోన్లకు వస్తోందని ఎస్ఐ రాజకుమార్ తెలిపారు. గురువారం మండల వ్యాప్తంగా కొంతమంది ఫోన్లకు ఎమర్జెన్సీ అలెర్ట్ అంటూ ఓ మెసేజ్ రావడంపై పలువురు ఎస్ఐను సంప్రదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భయాందోళనకు గురి కవాల్సిన అవసరం లేదని, ఆ మెసేజ్‌ల పై డిపార్ట్‌మెంట్ పాన్ ఇండియా ఎమర్జెన్సీ మోబైల్ అలర్టును ప్రయోగాత్మకంగా నిర్వహించిందన్నారు. నేషనల్ డిజాస్టర్ మెనేజ్మెంట్ అథారిటీ అనుబంధంతో ఈ టెస్టింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.

భవిష్యత్తులో ప్రకృతి విపత్తుల నుంచి ప్రజలను అలర్ట్ చేయడానికి ట్రయల్ టెస్ట్ చేశారని, కాగా ఎమర్జెన్సీ మెస్సేజ్ ఫస్ట్ టైమ్ 2023 జూలై 20న ప్రయోగాత్మకంగా పంపించారని, ఆ తర్వాత సెప్టెంబర్ 15న, తాజాగా 21సెప్టెంబర్ మూడోసారి ట్రయల్ టెస్ట్ నిర్వహించారని తెలిపారు.

# డీన్స్ పారదర్శకతను తప్పుబట్టడం హాస్యాస్పదం

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 21 ప్రభాతవార్త :**
గత కొద్దిరోజులుగా విశ్వవిద్యాలయంలో కెటగిరి2 పీహెచ్‌డీ అడ్మిషన్లకు సంబంధించిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని కేయూ డీన్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రనకటన సభ్య సమాజాన్ని దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా చేసింది. డీన్స్ చేసిన ఈ ప్రకటనను అపహాస్యం చేస్త కేయూ డీన్స్ పారదర్శకతను నిరూపించుకోవాలి అంటూ కేయూ జేఏసీ పేరున విడుదల చేసిన ప్రకటన హాస్యాస్పదంగా ఉందని ఆల్ ఫ్యాకల్టీ డీన్స్ కేయూ వరంగల్ వారు దీన్ని మేం నిర్వంద్వంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. డీన్స్, వీసీ చేతిలో కీలుబొమ్మలు అంటు చేసిన ఈ ప్రకటన సరైంది కాదని, కేటగిరి 2, పీహెచ్‌డీ సీట్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో 75శాతం సీట్లు పొందడమే డీన్స్ పారదర్శకతకు నిదర్శనం అన్నారు. అమాయమైన విద్యార్థులు స్వార్థపరుల చేతిలో కీలుబొమ్మలుగా మారి తమ విలువైన కాలాన్ని వ్యర్థం చేసుకోకూడదని విన్నవించారు. తల్లిలాంటి విశ్వవిద్యాలయంను, గౌరవాన్ని కాపాడాలని సూచించారు.

# బేటి బచావో బేటి పడావో అవగాహన సదస్సు




**నర్సంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**
వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని గురజాల గ్రామంలో గురువారం మహిళా సాధికారత కేంద్రం వారిచే బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పై సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జెండర్ స్పెషలిస్ట్ హర్షిత మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎటువంటి సమస్యలు ఎదురుకుంటున్నారు వాటిని ఎలా నివారించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోడిశాల మమతాసదానందం, వివో, ఆర్‌పి, అంగన్వాడీ టీచర్, పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### చికిత్స పొందుతూ ఒకరి మృతి

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**
చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని జీడిగడ్డ తండా గ్రామంలో నెలకొంది. స్థానిక కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పండగ చెందిన భూక్య సుమన్ (28) అనే వ్యక్తి కూలీ పని చేస్తాడన్నారు. కొద్దిరోజులుగా ఇంట్లో కుటుంబ కలహాలు వచ్చాయాన్నారు. ఈ క్రమంలో ఈ నెల 17న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. వెంటనే వరంగల్‌లోని ఎంజీఎంలో చేర్పించారన్నారు. చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి గురువారం మృతి చెందాడన్నారు. అతడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ప్రియాంక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

### ఘనంగా పోషణ మహోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**
మండలంలోని లింగగిరి చెన్నారావుపేట గ్రామాలలో గురు వారం పోషణ మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మంతాలు అక్షరా భ్యాసం అన్న ప్రాసనలు ప్రతిజ్ఞ హ్యాండ్ వాష్ నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మి, వార్డ్‌మెంబర్ కల్పన, సీఏ సుధ, సీసీ కట్టయ్య, ఏడబ్ల్యూటిఎస్ లక్ష్మిబాయి, దేవామ్మ, విజయ, యాకలక్ష్మి, పూల, సంబలక్ష్మి, వనితా, రమ, క్రిష్ణవేణి, వినోద, రజిత, ఆశ, వివో మెంబర్స్ భాగ్య, శారద, తల్లులు పాల్గొన్నారు.

### గృహలక్ష్మీ పథకం నిరుపేదలకు వరం



**దుగ్గొండి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం నిరుపేదలకు వరం లాంటిదని ఎంపీపీ కాట్ల కోమాలభద్రయ్య అన్నారు. మండ లంలోని బిక్కాజిపల్లి గ్రామంలో గురువారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహాకారంతో కన్నబోయిన రమా అనిల్‌కు గృహాలక్ష్మి పథకం పనులు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీన వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదకు అండగా ఉంటున్నాడన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగనబోయిన భాగ్యలక్ష్మి లింగయ్య, ఎంపీటీసీ బండి జగన్నాథం, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ డ్రైవర్ కుమారుడికి ఎంబీబీఎస్ సీటు



**నర్సంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**
నర్సంపేట డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న నూనావత్ కిషన్ కుమారుడు లోకేష్ ఎంబీబీఎస్ సీటు పొందాడు. జూన్‌లో జరిగిన ఆల్ ఇండియా నీట్ ద్వారా జరిగిన ప్రవేశ పరీక్ష ఫలితాలు ఇటీవల విడుదల అయ్యాయి. అందులో నర్సంపేట మండలం భోజ్యనాయక్ తండాకు చెందిన లోకేష్ ను ఎంబీబీఎస్ సీటు వరించింది. బుధవారం మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో లోకేష్ ప్రవేశం పొందాడు.

# ప్లాస్టిక్ పూర్తిగా నివారిద్దాం కాలుష్య రహిత సమాజానికి పాటుపడదాం




**నల్లబెల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**
ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా నివారిద్దాం కాలుష్య రహిత సమాజానికి పాటుపడదామని మండలంలోని కొండాపూర్ సర్పంచ్ గుబా తిరుపతమ్మ రాజు పేర్కొన్నారు. గురువారం గ్రామంలోని స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ మోదుగ ఆకులతో విస్తరి ఆకులుకుట్టే కార్యక్రమం చేపట్టారు. ఈ ఆకులతో ఆహారాం భుజిస్తే ప్రతారితం శరీరంలోకి వెళ్లి అనేక ఔషద గుణాలను కలగజేసి మానవాలికి సంపూర్ణ ఆరోగ్యానికి అందించేందుకు దోహదపడతాయని తిరుపతమ్మ రాజు పేర్కొన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుందని దీంతో మానవాళికి జంతు జాతికి వృక్షజాతికి అనేక సమస్యలు తీసుకొస్తాయన్నారు. అదే పేపర్ లేదా ప్రకృతి సిద్ధమైన ఆకులు కేవలం మూడు నెలల్లోనే భూమిలో కలిసిపోయి మనకు ప్రకృతికి ఎలాంటి హాని కలించవని ఆమె సూచించారు. ప్రకృతి సిద్ధమైన వనరులను ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాలగిరి రజిత, స్వచ్ఛత హి సేవ గ్రామీణ మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానో పాధ్యాయురాల్లకు ఘన సన్మానం



**నల్లబెల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**
మండలంలోని మండల కేంద్రంతోపాటు నందిగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు ఇటీవల బదిలీపై ప్రదానోపాధ్యాయురాల్లుగా పదవీ బాధ్య తలు చేపట్టిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఏ వసంత ఎం అనురాధ లను పిఆర్‌టియు మండల శాఖ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ఘనంగా గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఉడత రాజేందర్, రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు పోలోది భిక్షపతి, గౌని చంద్రశేఖర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎస్ రాజేశ్వరి, జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు పీరాల మల్లయ్య, జిల్లా కార్యదర్శి కే అశోక్, మహిళా ఉపాధ్యక్షురాలు ఏ సునీత, మండల అసోసియేటెడ్ అధ్యక్షుడు శనిగరం శ్రీనివాస్, కార్యరద్శి ఎం శ్రీనివాస రావు, ప్రమీల, శారద, రామ్, మనోహర్, కిషన్, రాంబాబు, కిరణ్ కుమార్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాగులో నాణ్యమైన విత్తనాలు నాణ్యమైన మందులను వాడాలి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**
అన్నదాతలు సాగు బడిలో నాణ్యమైన మందులను పంటలపై ఉపయోగించి అధిక దిగుబడులు పొందాలని డాక్టర్ బ్రాండ్ కంపనీ ఐఐఎల్ సేల్స్ ఆఫీసర్ ఓదెలు పేర్కొన్నారు. మండలంలోని దస్తగిరి పల్లె గ్రామంలో పై కంపెనీకి సంబంధించిన పత్తి పంటపై రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ పత్తి పంటపై పచ్చ తెల్ల దోమ పెనుబంకతో పాటు తామర పురుగులను నివారించేందుకు సమర్థవంతంగా పనిచేసే ట్రాక్టర్ బ్రాండ్ ఐఐఎల్ కంపెనీ వారికి సంబందించిన హెర్కులప్ మందు ఒకటేనని అయన తెలిపారు. ఈ మందును రైతులు ఉపయోగించి కీటక నివారణతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చు అన్నారు. అనంతరం ఈ నాణ్యమైన మందులను వాడిన రైతులు తమ అనుభవాలను తోటి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేల్స్ ట్రైనీ శివ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులను కాపాడుకోవాలి పశువు సంపదను పెంపొందించుకోవాలి



**దుగ్గొండి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**
గ్రామీణ ప్రాంతంలో రైతులు పశువు సంపదను పెంపొందించుకోవాలని ఎంపీటీసీ బండి జగన్నాథం అన్నారు. మండలంలోని పోనకల్ గ్రామంలో గురువారం పశు సంవర్ధక శాఖ మరియు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం గాలికుంటు వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. 65 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. గాలికుంటు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి, డాక్టర్స్ శారద, రామ్మోహన్, రాజేందర్, సురేష్, గఫ్వార్, లవణ్‌కుమార్, గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండీ జహంగార్, రాజ్‌కుమార్, వెంకన్న, కుమారస్వామి రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ షాపింగ్ క్లాంపెక్స్‌కు భూమి పూజ



కాటారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ షాపింగ్ కాప్లెంక్స్ కోసం గురువారం భూమి పూజ నిర్వహించినట్లు సర్పంచ్ దోమ రాహూల్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా భూమి పూజ చేసి కాంప్లెక్స్ నిర్మాణం కోసం ముగ్గును పోసినట్లు తెలిపారు. ఈసందన్భంగా సర్పంచ్ రాహూల్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా అందరూ కలసి కట్టుగా నడిచి పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వారితో పాటు పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం



కన్నాయిగూడెం ప్రభాతవార్త:

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా తుపాకులగూడెం గ్రామ పంచాయితీలో శ్రమదానం కార్యక్రమం సర్పంచ్ కోరం సూర్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు టీచర్ల గ్రామ స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల గ్రామ లీడర్ల, గ్రామ పంచాయితీ ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో తడి, పొడి చెత్త పైన గ్రామ పరిస్థితి, అనే అంశం గ్రామస్తులతో చర్చించి వారికి అవగాహన కల్పించామని అన్నారు. గ్రామ పంచాయితీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సీచనల్ వ్యాధులు వ్యాపిస్తున్న దృష్ట్యా తప్పకుండా పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. అలాగే గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

## ముప్పనపల్లి గ్రామంలో రక్తదాన శిబిరం



కన్నాయిగూడెం ప్రభాతవార్త:

గురువారం ముప్పనపల్లి సహాయనిది టీమ్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం ముప్పనపల్లి గ్రామంలో ముప్పనపల్లి సహాయనిది సభ్యుల ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ హాజరయ్యారు. అలాగే వివిధ గ్రామాల యువకులు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, సహా 36 మంది చాలా అధికసంఖ్యలో రక్తాన్ని దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముప్పనపల్లి సహాయనిది సభ్యులు అబ్బు సతీష్, చీదరి సుమన్, చిట్యం శ్రీను, జాడి రాంబాబు, కావిరి సంతోష్, వెంకటేష్, షాయకు, వంగరి రాజు, తిప్పనపల్లి రమేష్, విజయ్, కిరణ, రాజు, వెంకట్, సతీష్, మహేష్, సంతోష్, ప్రవీణ్, అరికిల్ల సంపత్, నామని రాజేష్, ప్రమోద్, మునీర్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు అరెస్టును ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన



గోవిందరావుపేట ప్రభాతవార్త:

పస్ర గ్రామంలో గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు అనంతరెడ్డి నాయకత్వాన, దాదాపు 80మంది మహిళలు చంద్రబాబు అరెస్టును నిరసిస్తు పసర గ్రామంలోని పి ఎస్ ఆర్ గార్డెన్ నుండి పస్రా చౌరస్తా వరకు కొవ్వొత్తులతో నిరసనచేయడం జరిగింది. ఈ కార్యరకమంలో మహిళలు బాబు అరెస్టును ఖండించాలని, సైకో జగన్ ప్రభుత్వం పోయి, సైకిల్ ప్రభుత్వం రావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనంతరెడ్డి మాట్లాడుతూ, చంద్రబాబు అరెస్టును దేశంలోనీ ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని కోరారు. ఎన్నికలలో జగన్‌కి ప్రజలే చెప్తారని, చంద్రబాబు నాయుడు నిస్వార్ధుడు అని మచ్చలేని నాయకుడని అనంతరెడ్డి అన్నారు. చంద్రబాబును బే శరత్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిషా బేగం, దేవా నాయక్, కృష్ణ ప్రసాద్, వెన్నెల, కవిత, లత, మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

### ఘనంగా సన్మానించిన పూర్వ విధ్యార్థులు





మంగపేట సెప్టెంబర్21, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కమలాపురం జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో గత 8సంవత్సరాలుగా విధ్యను బోధిస్తున్న ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు బదిలీ కావడంతో బదిలీపై వెళ్ళుతున్న ఉపాధ్యాయులు లకావత్ రాజేష్ ఎంఇఓ, రాయప్ప, వెంకటరమణి, ఝాన్సీ రాణి, సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, హరినాథ్, వెంకటేశ్వర్లు, నర్సింహారావు, అనంతరావు వారు కమలాపురం ప్రభుత్వ పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్ళుతున్న సందర్బంగా వారి వద్ద చదువు చేర్చుకున్న విధ్యార్థులు వారి సేవలను మర్చి పోకుండా గురువారం పూర్వ విధ్యార్థులు(2016-2017) ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్ళుతున్న ఉపాధ్యాయులకు వారి మీద ఉన్న అభిమానంతో ఉపాధ్యాయులకు ఆపాఠశాలలో వారిని శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.. ఈకార్యక్రమంలో పూర్వ విధ్యార్థులు చంద్రశేఖర సందీప్, వీరగాని సాయిరాం, ఏరుకొండ రాజేష్, గంప నర్సింహారావు, మిరియాల అప్పారావు, ఎండీ యాఖూబ్‌పాషా, బట్టు సాయికుమార్, యాసం సాయితేజ, బూర సాయితేజ, చెట్టుపల్లి శ్రావణ్, రామరాజు, పి.రాజేష్ తదితరులు పాల్గోనాన్రు. అభిషేక్‌రెడ్డి మరియు ఉపాధ్యాయ భృధం తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



కాటారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

తెలంగాణ జాతీపిత పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి కార్యక్రమాన్ని కాటార మండల పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రమైన గారెపల్లిలో గల అంబేద్కర్ వద్ద ఆచార్య కొండా లక్ష్మణ్ బాపుజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు సత్యనారాయణ, అమృత సంతోష్, మాచర్ల రాజేందర్, పులి అశోక్, గాదె రమేష్, దాసరి గట్టయ్య, రాజయ్య, బలరాం, రాములు, మల్లయ్య, రవి, సత్యనారాయణ, సదాశివ, సురేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాజబాబు, విష్ణు, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంటపల్లి అన్నదానంలో పాల్గొన్న తోట జనార్ధన్

కాటారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని ఎర్రగుంటపల్లిలో ప్రతిష్టించిన గణపతి నవరాత్రుల వేడుకల్లో నాలుగవ రోజులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఎంపిటీసీ తోట జనార్ధన్ పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్భంగా పసుల విజయ-రామచంద్రం దంపతులు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో తోట జనార్ధన్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పసులగశంకర్, కొట్టె శ్రీహరి, జక్కు మొగిలి, తోట వెంకటస్వామి, గౌరోజు చిన్న రామన్న, ఎర్రగుంటపల్లె యువతతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయ పున:నిర్మాణానికి రూ.లక్ష సహాయం



కాటారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పున:నిర్మాణంలో భాగంగా బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి మాజీ ఎంపి గడ్డం వివేక్ వెంకటస్వామి రూ.50వేలు, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డి రూ.50వేలు విరళంగా అందజేశారు. అనంతరం వారికి ఆలయ పున:నిర్మాణ కమిటీ సభ్యులు కొట్టె శ్రీహరి, కొట్టె ప్రభాకర్‌లు శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ పున:నిర్మాణ కమిటీ సభ్యులు కొట్టె శ్రీహరి, కొట్టె ప్రభాకర్, బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, మల్క మోహన్ రావు, దుర్గం తిరుపతి, విజయ రెడ్డి, పూసాల రాజేంద్ర ప్రసాద్, బొంతల రవీందర్, జాడీ లక్ష్మన్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ హయంలోనే ఆలయాలకు పూర్వ వైభవం

**దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

**భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**రూ.3కోట్లతో నిర్మించిన ధార్మిక భవనాన్ని ప్రారంభించిన మంత్రులు**



**హన్మకొండ,సెప్టెంబర్21,ప్రభాతవార్త**

సీఎం కేసీఆర్ హయంలోనే తెలంగాణలోని ఆలయాలకు పూర్వవైభవం సంతరిస్తోందని దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ నగరంలోరూ.3కోట్ల వ్యయంతో నిర్మించిన నాలుగు అంతస్తుల ధార్మిక భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ ‍ రెడ్డి, పంచా యితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ హాజరై ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌లతో కలిసి ప్రారంభించారు.మంత్రి ఇంద్రకరణ ‍ రెడ్డికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ముందుగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ ‍ రెడ్డి మాట్లాడారు.సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు.ముందుగా వేయిస్తంబాల గుడి, రుద్రేశ్వర స్వామి,భద్రకాళి అమ్మవారి ఆలయాలను మంత్రి ఇంద్రకరణ ‍ రెడ్డి, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు,సత్యవతి రాథోడ్‌లు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్‌లతో కలిసి సందర్శించి అమ్మవారిని,స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రులను అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలోకుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ తదితరులు ఉన్నారు

# హన్మకొండను స్పోర్ట్స్ హబ్‌గా చేసేందుకు కృషి చేస్తా

**ప్రభుత్వ చీఫ్ విప్,పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్**

**ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ అంథ్లెటిక్స్ మీట్**



**హన్మకొండ,ప్రభాతవార్త**

హన్మకొండ నగరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా చేసేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ చీఫ్ విప్,పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.గురువారం నగరంలో నిర్వహించిన ఖేలో ఇండియా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖేలో ఇండియా కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీ యమన్నారు.వచ్చే నెలలో సౌత్ జోన్ పోటీలకు హనుమకొండ నగరం అతిథ్యం ఇస్తుందన్నారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. నగరం ఇప్పటికే ఎడ్యుకేషన్ హబ్‌గా హెల్త్ హబ్‌గా స్పిరిచువల్ హబ్‌గా మారిందని స్పోర్ట్స్ హబ్‌గా చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. జెఎన్ఎస్ స్టేడియంలో మౌలిక వసతులను ఇప్పటికే పెంచామని తెలిపారు. క్రీడాకారులకుకావలిసిన అన్ని సౌకర్యాలను అంది ంచేందుకు సిద్ధంగా ఉన్నా మన్నారు. అనతంరం కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ భారతీయ మహిళలు అన్ని రంగాల్లో రాణి స్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయం సంస్థ చైర్మన్ అజిజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల సేవలను గుర్తించని కేంద్ర ప్రభుత్వం

**ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్,ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

**తపాలా ఉద్యోగుల 12వ జాతీయ మహాసభలు**




**హన్మకొండ,ప్రభాతవార్త**

గ్రామీణ తపాలా ఉద్యోగుల సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం లేదని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద ‍ కుమార్,ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌లు అన్నారు. గురువారం హన్మకొండ నగరంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్ నివాసంలో భారత తంతి తపాలా ఉద్యోగులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉన్నటువంటి గ్రామీణ తపాలా ఉద్యోగులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి గ్రామీణ తపాలా ఉద్యోగులు కృషి చేస్తున్నారన్నారు.వారి సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం లేదని అన్నారు.గతంలో కాంగ్రెస్,ఇప్పుడు బిజెపి ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఈ చారిత్రాత్మక నగరంలో 12వ జాతీయ మహాసభలు నిర్వహించిమరోసారి వారి యొక్క సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లడానికి బిఆర్ఎస్ పార్టీ సహకారం అందిస్తుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, జిల్లా గ్రంథాలయం చైర్మన్ అజీజ్‌ఖాన్,తపాలా ఉద్యోగులు సంఘం జిల్లా డివిజన్ కార్యదర్శి బొడ్డున వెంకటేశ్వర్లు,రాష్ట్ర అధ్యక్షుడు రాజేందం ‍ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి జయరాజు,కోశాధికారి మర్రి కొమురారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరకాలను జిల్లా చేయడమే యోధులకిచ్చే గౌరవం

**పరకాలను తెర మరుగు చేసే యోచన పాలకులది**

**జిల్లా సాధన ఉద్యమంలో ఎందరో**

**పరకాల,ప్రభాతవార్త**



పోరాటల గడ్డగా పేరొందిన పరకాలను అమరువీరుల జిల్లాగా చేయడమే ఆయోధుల కిచ్చే గౌరవం.పరకాలను జిల్లా చేయాలని పరకాల ప్రాంత ప్రజలు ముక్తకంఠంతోనినదిస్తూ ఉద్యమాలు కొనసాగిస్తున్నారు. అయితే పాలకులు మాత్రం అందుకు విరుద్ధంగా పరకాలను తెర మరుగు చేసే యోచన చేస్తున్నారని పలువురు సందేహాలువ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు కరీంనగర్ జిల్లాలో ఉన్న పరకాల పాత తాలూకా నిజాం రజాకారులపై తిరుగుబాటు బావుట లేపి నెత్తురు చిందించిన నేల.దేశ స్వాతంత్రంఅనంతరం విముక్తి లభించిన పరకాల తొలుత మున్సిపాలిటీగా వెలిసింది.తదనంతరం గ్రామ పంచాయితీగా పరిణమించింది.అదే సమయంలో తొలిసారిగా జరిగిన రాష్ట్ర ఎన్నికల సమయంలో పరకాల నియోజకవర్గంగా వెలిసింది.నియోజకవర్గం కింద పరకాల,రేగొండ, చిట్యాల,మొగుళ్లపల్లి, భూపాలపల్లి, మండలాలు ఉండేవి.దాంతో పరకాల వ్యాపార కేంద్రంగా వీరజిల్లింది. నియోజకవర్గాల పునర్విభజనతో శాయంపేట నియోజకవర్గం మాయమై భూపాలపల్లి నియోజకవర్గంగా ఏర్పాటయింది.తదనంతరం అధికార పార్టీ నాయకులు పట్టుబట్టి పరకాలను జిల్లా చేయాల్సిది పోయి భూపాలపల్లిని జిల్లాగా చేశారు.దాంతో పరకాల ప్రాంతానికి చెందిన అన్ని వర్గాల వారికి ఆ నిర్ణయం సరికాదనిపించింది.ఈ క్రమంలో విద్యావంతులు, లాయర్లు, కిరాణం, వర్తక, కూరగాయల వ్యాపారులు,రోడెక్కి పరకాలన జిల్లా చేయాలని నినదిస్తూనే ఉన్నారు.వారితో పాటు విద్యార్థులు విపక్షాలు సైతం దీక్ష బూని ఆందోళనలు ఉదృతం చేశారు.ఆమరణ నిరాహార దీక్షలు రాస్తారోకోలు ధర్నాలు చేస్తూనే ఉన్నారు.ఇప్పటికీ పార్టీకి చెందిన వారు పరకాలను అమరువీరుల జిల్లా చేయాలనే ప్లెక్సీలు పరకాల ప్రధాన రహదారుల వెంట దర్శనమిస్తూనే ఉంటాయి.అయినా పాలకులకు ఘోష వినిపిచదు కనిపించదు.




## ఓబిసి కమీషన్ చైర్మన్‌ను కలిసిన ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు

**హన్మకొండ,ప్రభాతవార్త**



ఢిల్లీలో ఓబిసి కమిషన్ చైర్మన్ గంగారాం ఆహిర్‌ను ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగుర్ల వెంకన్న సమన్వయంతో రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ,రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వలిగే సాంబారావులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఆరె కులాన్ని జాబితాలో చేర్చే విషయంపై ఆరె సంక్షేమ సంఘంనాయకులు చేసిన కృషి వల్ల గతంలో ఓబిసి కమిషన్ చైర్మన్ విచారణ చేసి నోట్ తయారు చేయడం జరిగిందని తెలిపారు.చైర్మన్ తయారు చేసిన ఆ నోట్ కేంద్ర కేబినేట్ ఆమోదం పొందవలసిన ప్రక్రియను తొందరగా పూర్తి చేసి ఆరె కులాన్ని ఓబిసి జాబితాలో వేంటనే చేర్చాలని ఓబిసి కమిషన్ చైర్మన్‌న డిమాండ్ చేసినట్లు వారుచెపా ్పరు.ఒబిసి కమిషన్ చైర్మన్ స్పందిస్తూ ఆరె కులాన్ని ఓబిసి జాబితాలో చేర్చే ప్రక్రియను త ్వరలోనే పూర్తి చేసి ఆరె కులానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లువారు పేర్కొన్నారు.అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,రాజ్యసభ సభ ్యడు లక్ష ్మణ ‍ లను కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరినట్లు తెలిపారు.

## సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం



**ఐనవోలు,సెప్టెంబర్21,ప్రభాతవార్త**

సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే,బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో

## అభద్రాతా భావంతో ఎమ్మెల్యేలు

**పరకాల,ప్రభాతవార్త**

పరకాల ప్రాంత ఎమ్మెల్యేలతో అభద్రా భావం స్పష్టమవుతుంది. బుధవారం జరిగిన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవ సభలో అది తేట తెల్లమయింది.పరకాల భూపాలపల్లి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ,జిల్లా పరిషత్ చైర్మన్ తమ ప్రసంగాల్లో అచి తూచి ప్రతిపక్షాలను విమర్శించే క్రమంలో మాట్లాడడడం గమనార్హం.రాష్ట్ర ప్రభుత ్వ పని తీరును విమర్శిస్తూనే అత్యుహ్సాహం వద్దని కార్యకర్తలను సైనికుల్లా పని చేసేలా సమయాత్తం చేయ్యాలనే ప్రతిపక్షాల దుష్ర ్రచారాన్ని తిప్పికొట్టాలని గండ్ర వెంకటరమణరెడ్డి వివరించారు. ధర్మా రెడ్డి తన ప్రసంగంలో ప్రతిపక్షాలను విమర్శిస్తున్న క్రమంలో అసహనం, తడబాటు కనిపించింది.ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి ఈ ప్రాంతానికి జరుగుతున్న అభివృద్ధి వివక్ష అన్యాయంపై ఏమైనా మాట్లాడుతారని అనుకుంటే నిరాశ మిగిలించడంతో పాటు పిడుగు లాంటి విషయంపడేశారు.పరకాలను కూడాలో కలుపుతారట ఆ వ్యాఖ్యలతో సబికులు అయోమయానికి గురి అయ్యారు.జిల్లా కేంద్రం కావాల్సిన పరకాల తెలంగాణ ప్రభుత్వం హయంలోనే ఎంతో వెనుకబడి పోయిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పరకాల ప్రాంతవాసుల కోరిక మేరకు రెవెన్యూ డివిజన్ సాధన సమితి చేపట్టిన ఆందోళనపోరాటల ఫలితంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయింది.అయినప్పటికీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొ ంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి నిలకడగా ఉంది.పరకాల మండలాన్ని పరకాల రూరల్, నడికూడ,మండలాలుగా విడగొట్టారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పరకాలలో భూములు ధరలు పెరగాలంటే కూడలో చేర్చుతామని ప్రకటించడం చర్చనియాంశమైంది.తదనంతరం జరిగే నష్టాలన మాత్రం పరిగణలోకి తీసుకోకపోవడం విడ్డూరం.భూములు కలిగి ఉన్న వారికి ధరలు పెరిగి ధనవంతులు కావచ్చేమో వ్యాపారులు చిరు వ్యాపారులు ఇతరత్రా వర్గాల వారి సంగతేంటీ మరీఇప్పటికే పరకాల వ్యాపారం దివాలా దిసి కొన్ని సంస్థలు కనుమరుగయ్యాయి.అవసాన దశలో ఉన్న పరకాల కుడాలో చేరుస్తామని ఎలాంటి పరిణామాలకు

# స్మశాన వాటిక ఆక్రమణపై రోడ్డు ఎక్కిన రైతులు

**-జాతీయ రహదారిపై రాస్తారోకో**

**-సీఐ తాసీల్దార్ హామీతో రాస్తారోకో విరమణ**

**ఖానాపురం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

ఖానాపురం మండల కేంద్రం శివారులోని తుంగబంధం సమీపంలో ఉన్న స్మశాన వాటికను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఖానాపురంకు చెందిన ప్రజలు గురువారం రాస్తారోకో చేపట్టారు.తుంగభద్ర సమీపంలోని జాతీయ రహదారిపై సుమారు 3 గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు.స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపైనే భీష్మించడంతో వాహనాలు భారీగా నిలిచిపో యాయి. దీంతో విషయం తెలుసుకున్న నర్సంపేట పట్టణ సీఐ రవికుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని అధికారులను పిలిపిస్తామని రాస్తారోకో విరమింప చేయాలని సూచించారు. దీంతో ప్రజలు రాస్తారోకో విరమింపజేసి అధి కారుల కోసం వేచి చూశారు.సంఘటన వద్దకు అధికారులు రాకపోవడంతో ఆగ్రహించిన ప్రజలు మరోసారి జాతీయ రహదారి పైకి చేరి రాస్తారోకో చేపట్టారు.దీంతో వాహనాలు మళ్లీ భారీగా నిలిచిపోయాయి.ఉన్నతాధికారులు వచ్చి స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని తమకు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజల వద్దకు ఎంపీపీ చేరుకొని ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరించుకుందామని సూచించారు.సంఘటన వద్దకు ఆర్ఐ సత్యనారాయణ కార్యదర్శి సుప్రజను పిలిపించగా ప్రజలు ఒప్పుకోలేదు. ఇంత విషయం తెలుసుకున్న రూరల్ సీఐ పుల్యాల కిషన్ సంఘటన వద్దకు వచ్చి ప్రజలతో



మాట్లాడి సమస్యను పరిష్కరించమని వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే రాస్తారోకో విరమింపజేయాలని సూచించారు.సంఘటన వద్దకు తహసీల్దార్ వస్తున్నాడని ప్రజలు అర్థం చేసుకోవాలని తెలపడంతో రాస్తారోకో విరమింపచేశారు. తాసీల్దార్ సిఐలు ప్రజలతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడంతో వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజు, సాంబయ్య, శంకర్, రమేష్. శైలజ, యాదమ్మ, యాకమ్మ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బూర్జువా పార్టీల ఎన్నికల హామీలకు మోసపోవద్దు

**నర్సంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

బూర్జువా భూస్వామ్య పాలక పార్టీల ఎన్నికల హామీలను మోసపోవద్దని అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ ఆశయ సాధనలో ముందుకు సాగాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు.గురువారం నర్సంపేటలోని జ్యోతిబసు నగర్‌లో జనరల్ బాడీ సమావేశం బండారి మల్లేష్ అధ్యక్షతన జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా కనుగుణంగా మౌళిక సదుపాయలు కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలం చెందారని స్వాతంత్ర్యం సిద్ధించి



76 సంవత్సరాలు పూర్తయిన నేటికీ మహిళలకు రక్షణ లేని స్థితి నెలకొన్నదని పైగా ప్రజా సంక్షేమం కోసం ఏర్పడిన చట్టసభలను అవకాశవాద అవినీతికర రాజకీయాలుగా మార్చారని విధానాల ప్రాతిపదికన కాకుండా వివిధ ప్రలోభాలతో ఓటర్లను మభ్యపెడుతున్నారని ఆశాజనక హామీలను ఇచ్చి విస్మరిస్తున్నారని అధికారంలోకి వచ్చాక నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి భారాలు మోపుతున్నారని ఈ క్రమంలో కోట్లాది రూపాయల అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు పెట్టుబడిదారులకు కట్టబెడుతూ అప్పులు మిగుల్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వంగల రాగసుధ, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు కుక్కల యాకయ్య, మోటం సురేష్, స్థానిక నాయకులు గడ్డం స్వరూప, ఈర్ల రాజు, సతీష్, బాబు, సుభద్ర, మొగిలి, దేవమ్మచ నిర్మల, ఐలమ్మ, లావణ్య, అచల యాకయ్య, రావమ్మ, కాజా తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మనేతర కులస్తులకు రాయితీ ఇవ్వడం సరికాదు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఉన్నటువంటి నాయి బ్రాహ్మనేతర కులస్తులకు ప్రభుత్వం రాయితీ ఇవ్వడం సరికాదని నాయి బ్రాహ్మణ సంఘం పెద్దలు అన్నారు.చెన్నారావుపేటలోని రజక,నాయి బ్రాహ్మణ సోదరులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రజక,నాయిబ్రాహ్మణ కులవృత్తులను కాపాడడానికి వారీ సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కరెంట్ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు.ఈ తరుణంలో ఇతర కులస్తులు దోభీ ఘాట్లు సెలూన్లు నడుపుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా వారికి రాష్ట్ర ప్రభుత్వం 250 యూనిట్ల ఉచిత కరెంట్ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని రజకులు, నాయి బ్రాహ్మణ కులస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.ఇతర కులస్తులకు ఉపాధి అవకాశాలు కల్పించారు తప్ప తమ కులస్తుల వారికి భంగం కలిగించొద్దన్నారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట రజక కుల పెద్ద చాపర్తి రాజు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, గౌరవ అధ్యక్షులు ఎడ్ల మల్లయ్య, మర్రి రమేష్, ఎడ్ల కుమారస్వామి, మర్రి మధుకర్, పున్నం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

గత సంవత్సరం కాలంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజనం కార్మికులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు మండల కేంద్రంలోని గురువారం ధర్నాతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు నెల నుండి నేటి వరకు పాఠశాలలో విద్యార్థులకు అందించే కోడిగుడ్ల బిల్లుతో పాటు ప్రతి నెల భోజన కార్మికులకు విద్యాశాఖ ద్వారా ప్రభుత్వం ఇచ్చే బిల్లులు పెండింగ్లో ఉండడంతో భోజన కార్మికులు అప్పుల పాలు కావడంతో దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇటీవల భోజన కార్మికులకు 3 వేల రూపాయలు గౌరవ వేతనాన్ని అందిస్తామని పేర్కొన్నప్పటికీ ఇప్పటివరకు కార్మికులకు అందకపోవడం బాధాకరమన్నారు.తక్షణమే పెండింగ్లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లును వెంటనే విడుదల చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మక్క, సుజాత, రజిత, రమ, పూల, నిర్మల, ఎండి అషం, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.




## ఇండ్ల నిర్మాణం ముఖ్యమంత్రి కేసీఆర్ వరం



**నల్లబెల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

గృహలక్ష్మి పథకం ద్వారా పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టడం ముఖ్యమంత్రి కేసీఆర్ వరమని ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ పేర్కొన్నారు.మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ మేకల లక్ష్మి సాంబయ్య అధ్యక్షతన అర్హులైన నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా నూతన గృహానికి ముగ్గు పోసి ఎంపీపీ సునీత ప్రవీణ్ గౌడ్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ పేదవారి సంతింటికలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం అభినందనీయమన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులైన లబ్ధిదారులందరికీ గృహ లక్ష్మి పథకం అందజేయడం జరుగుతుంది అన్నారు.అభివృద్ధి ప్రధాత నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవతో ఈ అద్భుతమైన పథకం నియోజకవర్గంలో అమలవుతుందని ఆమె గుర్తు చేశారు.ఎమ్మెల్యే ఆదేశానుసారం ఇల్లు నిర్మించుకునే అర్హుల పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి అశోక్, ఉపసర్పంచ్ కక్కర్ల శ్రీనివాస్, మామిండ్లపల్లి రాజు, మాజీ సర్పంచ్ చేరాలు గౌడ్, శంకర్, మాజీ ఎంపీటీసీ సృజనా రత్నాకర్, నాయకులు ఆకుల సాంబ రావు, కస్తూరి రవీందర్, బోయిన పోషకాలు, గాదం కొమురయ్య, కొమండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జెడ్పిటిసి స్వప్న



**నల్లబెల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని మామిండ్ల వీరయ్య పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గొటుకుల బుచ్చిరెడ్డి తండ్రి చంద్రయ్య మృతి చెందగా ఆ మృతుని శవయాత్రలు స్థానిక జెడ్పిటిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.అదేవిధంగా మండలంలోని ముచ్చుపుల గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు పసుల స్వామి తల్లి సారమ్మ మృతి చెందగా ఆ కుటుంబాన్ని సైతం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం మృతదేహంపై పుష్పకృత్యాన్ని ఉంచి ఘన నివాళి అర్పించారు.ఆ కుటుంబాలను ఓదార్చారు.వీరి వెంట ఎంపీపీ ఊటుగుల సునీత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, స్థానిక సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు నోట్స్‌బుక్స్ పెన్నులు పంపిణీ

**నర్సంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**



పట్టణంలోని 10 వార్డులో పోచమ్మ ఆలయంలో విఘ్నేశ్వరుని మండపంలో సకల విద్య మెదస్సు కలగడం కోసం సరస్వతి గరక తులసి పూజ జరిపి పిల్లలకు నోట్స్ బుక్స్ పెన్నులను వార్డ్ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీమాన్ శ్రీ నిశాంత్ శర్మ అయ్యగారు, వార్డులోని ప్రజలు, పిల్లలు, స్టూడెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్దలతో విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి ద్మ ప్రసాద్ పోచమ్మ యూత్ అసోసియేషన్ వారు నిర్వహించారు.

# సీఎంఆర్ఎఫ్ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోంది

○ బిఆర్ఎఫ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు ○ తెలంగాణ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి ○ ములుగు జడ్పీ చైర్మన్, అభ్యర్థి బడే నాగజ్యోతి ○ ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్



**ములుగు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు అన్నారు. ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, జడ్పీటీసీలు గై రుద్రమ దేవి అశోక్, తుమ్మల హరిబాబులు హాజరైన ఈ కార్యక్రమంలో సిఎంఆర్ఎఫ్ రూ. 3 లక్షల చెక్కును లబ్దిదారులైన తులా సువర్ణకు అంద జేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పథకం పేదల ప్రజలకు వరంలాంటిదని ఆయన తెలిపారు. నిరుపేదలు అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందగా అయిన ఖర్చులకు గాను ప్రభుత్వం సిఎం సహాయ నిధి నుండి చేయూత నందిస్తుందని ఆయన పేర్కొన్నారు. రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 10 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిఎంఆర్ఎఫ్ పథకం కింద ఇచ్చింది కేవలం 500 వందల కోట్ల రూపాయలు మాత్రమేనని, అదే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక 9 ఏళ్లలో 3 వేల కోట్ల రూపాయలు వెచ్చించి సిఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు ఇచ్చారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి సిఎం కేసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం ములుగు జిల్లాకు కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారని ఆమె తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు జరగని అభివృద్ధి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో జరిగాక తెలంగాణ సమగ్రాభివృద్ధి జరిగిందని అన్నారు. ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు జన్నారపు శ్రీను, గొర్రె సమ్మయ్య, సానికొమ్ము రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్‌కు ఎమ్మెల్సీ కవిత తొలి అడుగే కారణం

జాగృతి జిల్లా అధ్యక్షులు డా.పోరిక రవీందర్



**ములుగు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌కు తొలి అడుగు వేసింది ఎమ్మెల్సీ కవితక్క కారణమని జాగృతి జిల్లా అధ్యక్షులు డా. పోరిక రవీందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో బాణాసంచా కాల్చి, ప్రభుత్వ ఆసుపత్రి నుండి బస్టాండ్ వరకు ర్యాలీ తీశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జాగృతి వ్యవస్థాపకురాలు కవితక్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల 60 ఏళ్ల గోసకు చరమ గీతం పాడేందుకు అలుపెరగని పోరాటం చేసిన ధీశాలి కవితక్క అని ఆయన అన్నారు. మహిళా బిల్లు కారణంగా కవితక్కకు దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు మోడెం శివశంకర్ గౌడ్, జిల్లా మహిళా నాయకురాలు పి. స్వరూప, ఈశ్వరి, రాధ, ప్రేమలత, రమ, జాగృతి నాయకులు నాజర్ ఖాన్, కౌశిక్, అనిల్, రవి రామన్, పృథ్వీరాజ్, ఉట్ల తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు సమ్మక్క



**తాడ్వాయి ప్రభాతవార్త:** అంగన్వాడీ టీచర్లను పర్మినెంట్ చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి కురెందుల సమ్మక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 11నుండి ప్రారంభమైన అంగన్వాడీల నిరవధిక సమ్మె గురువారం 11వ రోజుకు చేరింది. గురువారం మండలంలోని అంగన్ వాడి టీచర్లు వినూత్నంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కురెందుల సమ్మక్క మాట్లాడుతూ అంగన్వాడీలను వెంటనే పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26,000 అందించాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పెన్షన్ , ఈఎస్ఐ ఉద్యోగ భద్ర సౌకర్యాలు కల్పించాలన్నారు. సుప్రీం కోర్టు ప్రకారం రాష్ట్రంలోనూ అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాడ్యుటీ చెల్లించాలని, రిటర్మెంట్ బినిఫిట్ టీచర్లకు 10లక్షలు, హెల్పర్లకు 5లక్షలు చెల్లించాలని, బట్టి వేతనంలో వ్యత్యాసం ఉండాలని ఇంక్రిమెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షులు జమున, నాయకులు సరిత, నిర్మల, వెంకటలక్ష్మి, 50మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలి



**పస్ర ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలని వర్గీకరణకు అడ్డుపడే వారికి బుద్ధి చెబుతామని డిమాండ్ చేస్తూ పసర చౌరస్తాలో 163వ జాతీయ రహదారిపై ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్, ఎం ఎస్ పి, అనుబంధాల సంఘాల ఆధ్వర్యంలో పార్లమెంటులో ప్రవేశపెట్టాలని, మాదిగ విద్యార్థి సమైక్యా ములుగుజిల్లా కన్వీనర్ పేరాల బలరామ్ మాదిగ అధ్యక్షతననా రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగుజిల్లా ఇన్చార్జ్ ఇరుగు పైడి మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలని, వర్గీకరణకు అడ్డుపడే వారికి బుద్ధి చెప్తామని, ప్రధాన ప్రతి పక్షాలను, అధికార పార్టీని అయినా బిజెపి అధికారంలో రాగానే 100రోజుల్లో వర్గీకరణ చేస్తానని, హామీ ఇచ్చి తొమ్మిదిన్నర సంత్సరాలు కావస్తున్న, మాదిగ ఆలు పేరుగా పోరాటం చేస్తున్నారిని, మాదిగల ఆకాంక్ష కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే మాదిగల వాడలకు వస్తే నీడలాగ మాదిగ సమాజం వెంటాడుతుందని హెచ్చరించారు. తక్షణమే జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో మాదిగ మాదిగ ఉపకులాల చిరకాల ఆకాంక్ష అయిన ఏబిసిడి వర్గీకరణ బిల్లును తక్షణమే పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి, గోవిందరావుపేట మండల ఇన్చార్జి తోకల రాంబాబు మాదిగ, తాడ్వాయి మండల ఇన్చార్జి ఎనగందుల మొగిలి మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, పసుల సమ్మయ్య మాదిగ, తిక్క దుర్గారావు, వంకాయల రంజిత్ మాదిగ, చుంచు చరణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ములుగు లో ఎమ్మార్పీ ధర్నా రాస్తారోకో



**ములుగు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** మహాజన సోషలిస్టు పార్టీ మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో పుల్లూరు కరుణాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ, నెమలి నర్సయ్య మదిగ, జన్ను రవి మాదిగ ల నేతృత్వంలో గురువారం ములుగు జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకపోతే బిజెపిని భూస్థాపితం చేస్తామని అన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమంలో భాగంగా ములుగులో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగుల దీక్ష విరమణ



**ములుగు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో 18 రోజులుగా చేపడుతున్న తెలంగాణ సర్వ శిక్షా ఉద్యోగుల దీక్షను గురువారం విరమించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ కవిత, బోయినపల్లి వినోద్ కుమార్‌లతో రాష్ట్ర నాయకత్వం జరిపిన చర్చల అనంతరం డిమాండ్‌లను నెరవేర్చుతామని, ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళతామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు. ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని దీక్షలో కూరుచ్న్న ఉదో ్యగులకు నిమ్మరస ం విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో క్వాలిటి కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి, ములుగు జాక్ అధ్యక్షులు చల్ల భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా తదితరులు పాల్గొన్నారు.

## పసరలో స్వచ్ఛతా హి సేవా పక్షోత్సవాల కార్యక్రమం



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** పసరలో స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాలు నిర్వహించినట్టు గ్రామ సర్పంచ్ ముద్దబోయిన రాము తెలిపారు. గ్రామపంచాయితీ కార్యాలయంలో గురువారం స్పెషల్ డ్రైవ్ శానిటేషన్‌లో తడి చెత్త, పొడి చెత్త, వ్యర్థాల ద్వారా కంపోస్ట్ ఎరువుల తయారీ చేసే విధానం గురించి, శ్రమైదానం, మహిళా గ్రామసభను తదితర కార్యక్రమాలను సర్పంచ్ ముద్దబోయిన రాము, ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా సెప్టెంబర్ 15వ తేదీ నుంచి అక్టోబర్2 వరకు గ్రామంలో గ్రామపం చాయితీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హసేవ పక్షోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తునట్లు సర్పంచ్ రాము తెలిపారు. అదేవిధంగా పసర చౌరస్తాలో గ్రామపంచాయితీ, ఐకెపి సిబ్బందితో స్వేచ్ఛతకై నా వంతు బాధ్యత అనే నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ రాము మాట్లాడుతూ, గ్రామప్రజలు, మహిళలు, యువకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేసి మన గ్రామాన్ని, మన గ్రామం పరిశుభ్రతలో మొదటి స్థానంలో ఉండాలని అన్నారు. ఈ కార్యరకమంలో గ్రామపంచాయితీ సెక్రటరీ పూనెమ్ శరత్ బాబు, ఐకెసిసి శ్యామ్, వివో పూలమ్మ రవణమ్మ, రవలి, బచ్చమ్మ, విజయ, సమ్మక్క, నాగమ్మ, శ్రీ ఎస్ హెచ్ జి సభ్యులు గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొండాలక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు మరువలేనివి



## మంత్రి దయాకర్‌రావు

పాలకుర్తి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంకోసం మాజీ మంత్రి స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలి ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి సందర్భంగా గురువారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో పుష్పాంజలి ఘటించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంకోసం తన మంత్రి పదవిని గడ్డిపోచలా వదిలేసిన సిబద్ధత గల రాజకీయ వేత్త కొండా లక్ష్మణ్ బాపూజీ అని నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని చెప్పారు. తన జలదృశ్యాన్ని ఉద్యమాలకు అడ్డాగా మార్చిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, రాష్ట్ర చేనేత సహకార రంగానికి అనేక సేవలు చేశారని, స్వరాష్ట్రం కోసం 75ఏళ్ల ఉద్యమం చేశారని, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికొరకు కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయ ఏర్పాటుకు తాను ఉంటున్న జలదృశ్యాన్ని అప్పగించిన మహోన్నత వ్యక్తిగా కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్రలో నిలిచిపోతారని, వారితో తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ప్రజాప్రతినిధులు, పద్మశాలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సాధించలేనిది ఏదీ లేదు

హన్మకొండ,ప్రభాతవార్త



ప్రధాని నరేంద్రమోడీ సాధించలేనిది ఏదీ లేదని బిజెపి పార్టీ హన్మకొండ జిల్లా అద్యక్షురాలు రావుపద్మ గురువారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం ఒక శుభ పరిణామమన్నారు. నారీశక్తి వందన్ అధినియం పేరిట తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు ఒక చారిత్రక సంబరమన్నారు. ఒక విప్లవాత్మక బిల్లు నేడు లోక్ సభలో ఆమోదం పొందడం భారతదేశ చరిత్రలోనే ఒక మహత్తర సంఘటన అన్నారు. గత 75 ఏళ్లలో ఎన్నో విధాలుగా మహిళ బిల్లు కొరకు చర్చలు జరిగాయని రాజ్యసభలో కూడా ఒకసారి మహిళ బిల్లు ఆమోదించబడింది. కానీ అనాడు కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాల స్వలాభం కోసం వారు చేసిన రాజకీయాల కారణంగా ఆ యొక్క బిల్లు ఆమోదం పొందలేదన్నారు. నేడు మోడీ నాయకత్వంలో భారత మహిళలకు లోక్‌సభలో, రాష్ట్ర అసెంబ్లీ సీట్లలో మహిళలకు స్థానాలను రిజర్వ్ చేసి వారికి కానుకగా అందించిన గొప్ప నాయకుడు మోడీ అని కొనియాడారు. ఈ సందర్భంగా నా తోటి మహిళమనులందరికీ అభినందనలు తెలియజేశారు. మహిళ ఆధారిత దేశ అభివృద్ధి దిశగా ఇది మరో కీలక అడుగు అన్నారు. ఈ బిల్లు రాజ్యసభలో కూడా ఆమోదం పొంతుతుందని నమ్మకం ఉందని పేర్కొన్నారు.

# మహాజాతరకు పకడ్బందీ పనులు

(మొదటి పేజీ తరువాయి..)

గతంలో జరిగిన లోటుపాట్లను వచ్చే జాతరకు లేకుండా చూసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా ఈ సారి ముందస్తుగానే నిదులు మంజూరు అవుతున్నందున పనులు కూడా ముందస్తుగానే ఉంటాయని ఆయా శాఖల అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ .. జాతర విజయవంతానికి అందరూ సహకరించాలన్నారు. ఇంకేమైనా సమస్యలు ఉంటే వచ్చే సమీక్షలో చెప్పాలని సూచించారు. మొదటగా ఇద్దరు మంత్రులకు ఎండోమెంట్ అధికారులు, పూజారులు ఘనస్వాగతం పలికారు. దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తన నిలువెత్తు బంగారాన్ని తులాభారం తూగి దేవతలకు సమర్పించారు. అంతేకాకుండా సమ్మక్క సారలమ్మ దేవతలకు పట్టువస్త్రాలు, చీరెసారెలను సమర్పించారు. అనంతరం దేవతా ప్రసాదాలను మంత్రులకు సమర్పించి శాలువాలతో సన్మానించారు. అనంతరం అతిధి క్యాంప్ ఆఫీసుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. జాతర పరిసరాలలో చేపట్టేబోయే పనుల పరిశీలన చేయడం ఎంతో ముఖ్యమన్నారు. మేడారం అభివృద్ధికి సీఎం కేసిఆర్ కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. సమీక్షా సమావేశంలో చేపట్టబోయే పనుల గురించి అధికారులు తెలిపిన విషయాలను ప్రభుత్వానికి అధికారులు పంపిన ప్రతిపాదనలో కూడా ఉండాలన్నారు. దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ .. మేడారం ఇంకా అభివృద్ధి దిశగా పయనించాలన్నారు. ఏమైన తప్పిపోయిన సమస్యలు ఉంటే సమీక్షా సమావేశం దృష్టికి తేవాలన్నారు. జాతర పరంగా దేవాదాయ శాఖ తరుపున చేపట్టబోయే పనులను నివేదిక రూపంలో సమర్పించాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా ఇటీవల సంబవించిన వరదల కారణంగా నష్టపోయిన దేవాదాయ శాఖకు చెందిన కళ్యాణకట్టలు ఇంకేమైనా ఉన్నట్లయితే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ తరుపున చేపట్టబోయే పనులను ఈసారి ముందస్తుగానే చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మనన బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ దండుగల మల్లయ్య, రెడ్‌కో చైర్మన్ సతీష్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు దిద్దిమోహన్‌రావు, ముంద్రాతి రాజేశ్వరి, శ్రీనివాస్, బండారు చంద్రయ్య, మాజీ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రేగా సర్సయ్య, ప్రస్తుతం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పొర్నిబెల్లి శవయ్య, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఎండోమెంట్ ఈవో రాజేందర్, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మంకిడి నర్సయ్య,కాయితి లింగాచారి, సల్లూరు లక్ష్మయ్య, ఆలేటి ఇంద్రారెడ్డి, గంగారం, బయ్యక్కపేట, బంధాల, దామెరవాయి, గ్రామాల సర్పంచ్‌లు ఎంపిక ఇస్తూ కార్యకర్తలు పాల్గొన్నారు.









# మండల అభివృద్ధికి సమిష్టి కృషిచేయాలి




గంగారం, సెప్టెంబర్21, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గంగారం మండల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. గంగారం మండలంలో గురువారం నీతి అయోగ్‌పై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మండలంలో విద్యా, వైద్యం, నీటి వసతులు తదితర అంశాలపై అంచనాలు వేసుకొని త్వరగా నివేదికలు పంపించాలన్నారు. అనంతరం గంగారంలో నిర్మాణంలో ఉన్న కస్తూర్బా పాఠశాల భవన సముదాయన్ని పరిశీలించిన కలెక్టర్ నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. సంబందిత అధికారులు కూడా దీనిపై దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరోజన, జెడ్పిటిసి రమ, సర్పంచ్‌లు సూరయ్య, బాలకృష్ణ, సుగుణ, సాంబయ్య, నరక్క, వెంకటలక్ష్మి, రమాదేవి, వైస్ ఎంపిపి వీరభద్ర పాల్గొన్నారు.

# భాదిత కుటుంబానికి ఆర్ధికసాయం



నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కేశెట్టి భాస్కర్ అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని నడికూడ ఆర్యవైశ్య సంఘం వారు పరామర్శించి ఆర్ధిక సాయం చేశారు. వారికి ఎల్లపుడూ సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు బల్లు రమేష్, ప్రధానకార్యదర్శి యంసాని వెంకటేష్, ట్రెజరర్ అనంతుల ప్రకాశం, గౌరవ అద్యక్షుడు కొంరవెల్లి రమేష్, సలహాదారులు కొంరవెల్లి సదానందం, కార్యవర్గ సభ్యులు కొంరవెల్లి ప్రకాశం, కట్కూరి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజాసేవకు కొండాలక్ష్మణ్ బాపూజీ జీవితం అంకితం

పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

కొండ లక్ష్మణ్ బాపూజీ జీవితం నిరంతరం ప్రజాసేవకు అంకితం చేశారని బిజెపి నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మ్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల్లో ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఆడెపు శ్రీనివాస్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వరంగల్ వార్త

## ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి
### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. బాపూజీ వర్ధంతి సందర్భంగా గురువారం వరంగల్ కొత్తవాడ జంక్షన్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపూజీ సేవలు మరువలేనివని , తెలంగాణకు ఎనలేని సేవలు చేశారని అన్నారు. వారు పద్మశాలీలు అయినా వారి జీవితమంతా తెలంగాణ కోసం శ్రమించారని అన్నారు. తెలంగాణ ప్రజలు గొప్పగా ఆరాధించే వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ సందర్భంగా జడ్పి మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్, యెలుగం లీలావతి సత్యనారాయణ, పద్మశాలి పెద్దలు, చిప్ప వెంకటేశ్వర్లు, మదనయ్య, స్థానిక పెద్దలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపులంతా సంఘటిత శక్తిగా ఏకం కావాలి



### డాక్టర్ పి. కాళిప్రసాద్‌రావు

**సంగెం, ఆగస్ట్ 21, ప్రభాతవార్త:**
మున్నూరుకాపులంతా సంఘటిత శక్తితో ఏకంకావాలని వరంగల్ జిల్లా ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ పి.కాళిప్రసాద్ రావు పటేల్ పిలుపునిచ్చారు. సంగెం మండల పరిధిలోని ఆశాలపల్లి క్రాస్ రోడ్డులో గల కూచన గార్డెన్‌లో జరిగిన సంగెం మండల మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన సమావేశానికి డాక్టర్ కాళీప్రసాద్‌రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాపు కుల బాంధవ్యులనుద్దేశించి కాళీ ప్రసాద్‌రావు పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 50లక్షల జనాబ గల మున్నూరు కాపులు అధిక సంఖ్యలో ఉన్నారని కాపు కుల బాంధవ్యులంతా సంఘటిత శక్తిగా ఏకం అయినపుడే అతితక్కువ సంఖ్యలో ఉన్న పాలకుల వద్ద మోకరిల్లకుండా బానిసత్వం నుంచి విముక్తులైనపుడే రాజకీయ రంగంలో రాటుదేలిన దీటులవుతామని అన్ని రంగాల్లో మున్నూరుకాపులే ముందుంటారన్నారు. మున్నూరుకాపు కులబాంధవ్యులు అన్ని రాజకీయపార్టీల్లో ఉన్నారని వారు ఏ పార్టీలో ఉన్నా పార్టీల ప్రస్థావన లేకుండా కుల ఐక్యత భావంతో ఉంటూ పరస్పరం సహకరించుకుంటూ కుల సంక్షేమం కోసం మనమంతా ఏకం కావాల్సి న సమయం ఆసన్నమైనదని తెలంగాణ రాష్ట్రంలో 50లక్షల జనాభ ఉన్న మున్నూరు కాపుల్లో 9 మంది ఎమ్మెల్యే కాగ మిగతా ఎంపీలు, మంత్రులు ఉన్నారని వీరి సంఖ్యను మరింత పెంచుకోవడానికి మన నాయకులు ఏ పార్టీలో ఉన్నా వీరిని గెలిపించుకొని రాష్ట్రంలో మన మున్నూరు కాపు సత్తానుచాటాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇతర కులాలు వెలమ 5%, 10% రెడ్డిలు మాత్రమే ఉన్నారని. ఎస్సీ, ఎస్టీ, బీసీలు 95% ఉండి కూడా మనకు రాజ్యాధికారం దక్కకపోవడం ఆందోళనకలిగిస్తుందని ఇంకా రెడ్ల, వెలమల పాలనే నడుస్తుందని వారి వద్ద మనం బానిసలుగా మారీ మోకరిల్లుతున్నామని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ బీసీలమంతా ఏకమై అంబేద్కర్ చూపిన ఆశయాలతో రాజ్యాధికారం కోసం ఐక్యమత్యంతో పోరాటం చేసినపుడే మనకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని ఆయన అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుండి బీజేపీ పార్టీ తరుపున తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాని. నియోజకవర్గ స్థాయి మున్నూరు కాపుకుల బాంధవ్యులంతా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మీ సేవకునిగా నేను ఋణపడి ఉంటానని ఆయన కులబాంధవ్యులను వేడుకున్నారు. ప్రతి మండలంలోని ప్రతి గ్రామం నుంచి ప్రతి కుటుంబం నుంచి ప్రతి ఒక్కరు నా గెలుపుకు కృషి చేయగలరని ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, జిల్లా బీజేపి నాయకులు ఆగ్రంపాడ్ మాజీ సర్పంచ్ గుళ్లపల్లి వెంకటేశ్వర్లు, గీసుగొండల మండల మున్నూరుకాపు నాయకులు గోదాసి చిన్న పటేల్, మున్నూరుకాపు మండల నాయకులు మాడిశెట్టి రవీందర్ ఆత్మకూర్, పగడాల రాజ్‌కుమార్ గీసుగొండ, రంగరాజు కృష్ణ తీగరాజుపల్లి, మాజీ సర్పంచ్ కొత్తగూడెం వాసం సాంబయ్య పటేల్, మాజీ సర్పంచ్ వాసం సురేష్ పటేల్ కొత్తగూడెం, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు నాడెం శాంతి కుమార్ పటేల్, గైనేని నిరంజన్ పటేల్ వరంగల్ జిల్లా మున్నూరుకాపు మాజీ అధ్యక్షులు, మున్నూరుకాపు జిల్లా నాయకులు సంపత్‌కుమార్ పటేల్, పంచగిరి ప్రసాద్ పటేల్, లక్ష్మయ్య పటేల్, రౌతు లక్ష్మయ్య పటేల్, అడ్డూరి జితేందర్ తీగరాజుపల్లి, రంగరాజు సుభాష్ చంద్ర (సన్ని), పూజారి సత్యనారాయణ పటేల్, సోలగుడి ప్రవీణ్ పటేల్, సోలగుడి బాబురావు, రంగరాజు రవీందర్ పటేల్, తదితర మున్నూరుకాపు సంఘాల నాయకులు, నాయకురాళ్లు పాల్గొన్నారు. .

## కొండ లక్ష్మణ్ బాపూజీ చరిత్ర కారుడు
### తెలంగాణ ఉద్యమంలో ఆయనోక కలికితురాయి
### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**
తెలంగాణ ఉద్యమ కారుడు భావి తరాలకు చిరస్మర నీయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. గురువారం మాజీ మంత్రి, వర్యులు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన స్వర్గీయ కోండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్బంగా వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వరంగల్ కొత్తవాడ చౌరస్తా వద్ద గల బపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలో పాల్గొని దేశ రాజధాని ఢిల్లీలో ఎముకలు కొరికే చలిలో జంతర్ మంతర్ దగ్గర తెలంగాణ కోసం దీక్ష చేసి తెలంగాణ వాధాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని అన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మహనీయుడని మన ప్రస్తుత రాష్ట్రంలో దొంగల పాలన నడుస్తుంటే అయన ఆత్మ ఘోసిస్తుందని అన్నారు. బహుజన హితమే తన అభిమతంగా సహకార రంగాభివృద్ధియే సకలజనుల అభివృద్ధిగా జీవితకాలం కృషిచేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఉన్నత పదవులను తృణప్రాయంగా ప్రజా సంక్షేమమే పరమావధిగా దేశం కోసం ధర్మం కోసం కుటుంబాన్ని స్వగృహాన్ని త్యాగంచేసిన త్యాగశీలిగా చరిత్రలో నిలిచి పోయాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పద్మశాలి కుల బాంధవులు స్థానికులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టుమిషన్,చీరల పంపిణీ

**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో పోచంపల్లి ఫౌండేషన్ వారి ఆద్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ పొందిన గ్రామంలోని మహిళలకు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో అందజేసిన కుట్టు మిషన్‌లు,చీరలు గ్రామ సర్పంచ్ బొట్ల సంధ్య పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్బంగా మహిళలకు మూడు నెలల పాటు బోజనాల వసతితో కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి వారికి ఉచితంగా కుట్టు మిషన్‌లు అందజేసినందుకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి,ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డికి గ్రామ మహిళల తరుపున దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెజ్జంకి రుఘునాదాచారి,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కరుణాదేవి,కుట్టుమిషన్ శిక్షణ ఇంచార్జ్ శ్రీదేవి,మాజీ సర్పంచ్ దోమ అరుణ



చంద్రయ్య,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దోమ మహేందర్,మహిళా సమైక్య సీఏ బొట్ల విమల,గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లుకు బీజం పడింది కాంగ్రెస్ హయాంలోనే
### మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ స్వాగత్తిస్తుంది
### మాజీ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ



**వరంగల్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**
పార్లమెంట్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఘనత కాగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ హయాంలోనే మహిళా బిల్లుకు బీజం పడిందని కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. పార్లమెంట్ లో మహిళా బిల్లు పాస్ అయినా సందర్బంగా వరంగల్ ఎంజీఎం సెంటర్లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్బంగా కొండా సురేఖ మాట్లాడుతూ 1989లో రాజీవ్ గాంధీ మహిళల సాధికారత కోసం ప్రణాళిక సిద్ధం చేసి మహిళా రిజర్వేషన్ కు బీజం వేసింది గుర్తుకు చేశారు. మహిళలు తమ కాళ్ళమీద తామే నిలబడే అవకాశం ఉందని మహిళలు అభివృద్ధి చెంది అన్ని రంగాల్లో ముందుండాలని దేశ ప్రగతికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఆనాటి ప్రతిపక్షాలు అడుగడుగునా అడ్డంకులు సృష్టించిన రాజ్యసభలో కూడా బిల్లును పాస్ చేశామని కొన్ని రాజకీయ కారణాల వలన ప్రతిపక్ష పార్టీల వలన లోక్ సభలో బిల్లు నిలిచి పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొండా అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు కొండ లక్ష్మణ్ బాపూజీ
### నివాళ్లర్పించిన మేయర్ దంపతులు

**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**
కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయులని ఆయన తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి అన్నారు. బాపూజీ 12వ వర్థంతిని పురస్కరించుకుని పద్మశాలి జిల్లా సంఘం ఆధ్వర్యంలో వరంగల్ కొత్తవాడ చౌరస్తా వద్ద బాపూజీ విగ్రహానికి గుండు సుధారాణి, ప్రభాకర్ దంపతులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్, పురపాలక మంత్రి కెటిఆర్‌లు బాపూజీ ఆశయా సాధనకు కృషి చేస్తున్నారని, అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లుతున్నారని అన్నారు. ప్రధానంగా చేనేత కార్మికుల కోసం అనేక పథకాలు తీసుకొచ్చారని, గతంలో ఎన్నడూ లేని విధంగా హెల్త్ కార్డులు అందజేశారని, వారి బ్యాంకు ఖాతాలో ప్రతినెల పెన్షన్ అందేలా చేశారని అన్నారు. చేనేత కార్మికులు అన్ని రంగాల్లో రాణించాలని అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నారని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడెపు రవీందర్, కోఆర్డినేటర్ నరేందర్, మాజీ జడ్పి చైర్మన్ సాంబారి సమ్మారాఆవు, మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్, స్థానిక నేతలు బాసాని శ్రీనివాస్, కట్కం విజయ్, కుచన ఒదేలు, కొలిపాక మదనయ్య, ఎలుగం పెద్ద భద్రయ్య, యెలుగం కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త



# ప్రజలను మరోసారి మోసంచేసేందుకే కాంగ్రెస్ బూటకపు హామీలు

## - ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ బూటకపు హామీలను తెరపైకి తీసుకవస్తుందని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లాకేంద్రం యశ్వంతాపూర్‌లోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో అధికార దాహం కోసం కాంగ్రెస్ ఇటీవల ప్రకటించిన గ్యారంటీ పథకాల స్కీం అంతా అబద్ధమన్నారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరునెలలు గడిచిపోతుందని, ఈ పథకాలను అక్కడ ఏ మేరకు అమలు చేస్తున్నారో ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్‌చేశారు. ప్రజలు కాంగ్రెస్ ఉత్తుత్తి హామీలను అస్సలు నమ్మవద్దన్నారు. జాతీయ విధానం కలిగి ఉండాల్సిన కాంగ్రెస్ రాష్ట్రానికో విధానం అమలు చేయడం హాస్యాస్పదమన్నారు. బీజేపీకి తెలంగాణ అంటే గిట్టదని, అడుగడుగునా అవమాన పరుస్తూనే ఉందన్నారు. అట్టడుగుస్థాయిలో తెలంగాణను సీఎం కేసీఆర్ మేధోశక్తితో దేశంలోనే నంబర్ వన్



స్థాయికి తీసుకవెళ్లాడన్నారు. కేంద్రం రాష్ట్ర అభివృద్ధికోసం పైసా సాయం చేయడం లేదని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం నిధులు ఇవ్వాలని కోరితే ప్రధానమంత్రి నరేంద్రమోడీ అవహేళన చేసి మాట్లాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఉమ్మడి వరంగల్‌జిల్లాలో బీజేపీకి ఒక్కసీటు కూడా రాదన్నారు. తెలంగాణ ప్రజలు ముచ్చటగా మూడవసారి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తలసరి ఆదాయం 3.17లక్షలకు పెరిగిందంటే కేసీఆర్ పరిపాలనకు అద్దంపడుతుందన్నారు. శుద్ధిచేసిన తాగునీరు, విద్యుత్‌సరఫరా, విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా ప్రతీ రంగంలో తెలంగాణ దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రతీ జిల్లాకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎంబీబీఎస్ కళను సాకారం చేయాలనే కేసీఆర్ ఆవయం నెరవేరిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జిల్లాకు ఒక మెడికల్ కళాశాల లేదన్నారు. స్వరాష్ట్రం సాధించిన తరువాత తెలంగాణలో 65లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంనుంచి నేడు 3కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడికి పెరిగిందంటే ఈ ప్రభుత్వం వ్యవసాయరంగానికి ఇచ్చే ప్రాధాన్యతకు గీటురాయిగా నిలుస్తుందన్నారు. తెలంగాణ అమలు చేస్తున్నసంక్షేమ పథకాలను చూసి పక్క రాష్ట్ర బార్డర్‌లో ఉన్న మహారాష్ట్రకు చెందిన అనేక గ్రామాలు ఇక్కడకు వస్తాయని మొరపెట్టుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జడ్పీచైర్మన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి, నాయకులు ప్రజాప్రతినిధుల బేబీ, చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, బెలిదె వెంకన్న, కందుకూరిప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయినగర్‌లో ఘనంగా గణనాథునికి ప్రత్యేకపూజలు

*జనగామ టౌన్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని సాయినగర్‌లో గణనాథుని నవరాత్రుల సందర్భంగా బొజ్జగణపయ్యకు గురువారం నాల్గవరోజు ఘనంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సాయినగర్‌కు చెందిన మహిళలు పెద్దసంఖ్యలో హాజరై గణనాథునికి ప్రత్యేకంగా అలంకరణ చేసి దూప, దీప నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. ఈసందర్భంగా మహిళలు కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో గొట్టం రజిత, జాల సరిత, గోదల రమాదేవి, కందుల ఉమారాణి, ఎస్.సుజాత, కొత్తపల్లి శోభ, మన్నె వసంత, వై.సంధ్య, చిట్టిమల్లె సరోజన, డి.పూలమ్మ, దాసి సరోజన, కొత్తపల్లి మంజుల, ఎన్.ఈశ్వరీబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాలక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

*జఫర్‌గడ్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



ఆచార్యకొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని మామిడాల సోమనారాయణ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సోమనారాయణ మాట్లాడుతూ కొండాలక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని, తెలంగాణకు ఎనలేని సేవలను అందించారని, తొలిదశ మలిదశ ఉద్యమంలో తెలంగాణకోసం వారు పాటుపడ్డారని అనానరు. వారి పుట్టుక పద్మశాలీలో అయినా కూడా వారి జీవితమంతా తెలంగాణకోసం శ్రమించారని కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ ప్రజలు గొప్పగా ఆరాధించే వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో అంజయ్య, విజయ్, లక్ష్మీనారాయణ, యాదగిరి, సోమశేఖర్, ఉపేందర్, ప్రభాకర్, సతీష్, వెంకటేశ్వర్లు, అంజయ్య, అశోక్, సుధాకర్, పవన్, అంజయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో రక్తహీనత గురించి అవగాహన

*చిల్పూర్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి, మల్కాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో బాలబాలికలు రక్తహీనత గురించి పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని, ఆకు కూరగాయాలు, విటమిన్ పదార్థాలు ఆహారంలో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో శ్రీపతిపల్లి అంగన్వాడీ టీచర్ తండా కవిత, మోతె గ్రేసీ, హెచఎం శ్రీకాంతన, శ్రీనివాస్‌రెడ్డి, మల్కాపూర్ అంగన్‌వాడీ టీచర్స్ విజయరాణి, రోజారమణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## డాక్ కమ్యునిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం అవగాహన సదస్సు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న తపాల కార్యాలయాల ద్వారా కేంద్ర ప్రభుత్వం పలురకాల పొదుపు పథకాలు ప్రవేశపెట్టిందని వీటిని ప్రజలు ఉపయోగించుకుని లబ్ధిపొందాలని జనగామ సబ్ డివిజన్ ఏఎస్పీ రమాదేవి కోరారు. కార్యక్రమానికి బచ్చన్నపేట సబ్‌పోస్ట్‌మాస్టర్ ఎలికట్ట నరేందర్‌గౌడ్ అధ్యక్షత వహించగా ఎంపీడీవో రఘురామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు భద్రత కూడిన చిన్న మొత్తాల పొదుపు పథకాలు, తక్కువరేటులో ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని, ప్రధానంగా వ్యవసాయ కార్మికులు, గీత కార్మికులు, హమాలీ వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులుఎవరైనా ఈ పథకాలను ఉపయోగించుకుని లబ్ధిపొందాలని కోరారు. పోస్టాఫీసులో సేవింగ్ బ్యాంక్ కాతా, రికరింగ్ డిపాజిట్ ఖాతా, టర్మ్ డిపాజిట్‌ఖాతా, మహిళ సమ్మన్‌సేవింగ్ సర్టిఫికెట్, కిసాన్ వికాస్ పత్రం గురించి ప్రధానంగా పది సంవత్సరాలలోపు బాలికలకు సుకన్య సమృద్ధి ఖాతా ఉన్నదని, దానిని ఉపయోగించుకుని బాలికల భవిష్యత్‌కు బంగారు బాట వేయాలని ప్రతీ ఇంట్లో కేవలం సంత్సరానికి 400రూపాయలతో పదిలక్షల రూపాయల బీమా సదుపాయం ఉన్నదని దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. మండలప్రజలకు పోస్టాఫీస్ పథకాల గురించి అవగాహన కల్పించి అమలు చేయాలని కోరారు. చేర్యాల సబ్‌పోస్ట్ మాస్టర్ ప్రసాద్, బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ సుధాకర్‌రెడ్డి రాములు, పోస్టల్ సిబ్బంది మల్లారెడ్డి, భిక్షపతి, రాజిరెడ్డి, లక్ష్మయ్య, పరుశ రాములు, వీరన్న, బచ్చన్నపేట పరిధిలోని పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లేగ దూడల పంపిణీ

*కొడకండ్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలో గురువారం యాకన్న గోశాల ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ లేగదూడలు పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు సేంద్రీయ ఎరువులను వాడాలని, రసాయన ఎరువులు వాడితే వచ్చే సమస్యలను రైతులకు వివరించారు. ఈసందర్భంగా వార్డుసభ్యులు ముత్యం అంజయ్య, గోశాల సభ్యులు యాకూబ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కడియం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



మండలంలోని సముద్రాల గ్రామం ఉపసర్పంచ్ ఇమ్మడి ప్రసాద్, మాజీ సర్పంచ్ తాటికొండ కుమారస్వామి ఆధ్వర్యంలో గ్రామస్తులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధికసంఖ్యలో తరలివెళ్లి కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. అలాగే గ్రామానికి చెందిన పలువురు ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ అవలంభిస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై కడియం సమక్షంలో పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్‌జెండా ఎగురవేయడానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని తెలిపారు.

## పౌష్టికాహారంతో ఆరోగ్యం కాపాడుకోవాలి

*రఘునాథపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*

పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనత బారినపడకుండా ఆరోగ్యవంతంగా ఉంటారని సీడీపీవో ఫ్లారెన్స్ అన్నారు. గురువారం రఘునాథపల్లి మండలంలోని వెల్ది మోడల్‌స్కూల్‌లో సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు సీడీపీవో ఫ్లారెన్స్ హాజరై మాట్లాడుతూ కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకుని రక్తహీనత నివారణ చేపట్టాలని అన్నారు. ఈసందర్భంగా పలుసూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేశ్, సూపర్‌వైజర్స్ సరస్వతి, లావణ్య, స్కూల్ టీచర్స్, అంగన్‌వాడీ టీచర్స్ యాదలక్ష్మీ, రజిత, నర్సమ్మ, లావణ్య పాల్గొన్నారు.



# మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



**దేవరుప్పుల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :**
మండలంలోని దేవునిగుట్ట గ్రామపంచాయతీ పరిధిలోని ధరావత్‌తండా, బానోతు తండాకు చెందిన కాంగ్రెస్‌నాయకులు బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధినిచూసి ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తాం అన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతనంగా పార్టీలో చేరిన వారికి సముచితస్థానం కల్పిస్తామని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మరోసారి బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రావడానికి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ధరావత్ బిచ్చా, ధరవాత్‌రాజు, భీమ, సునిత, బానోతు దస్రు, మంక్త, నందు, నర్సింహ, రమేష్, జమ్మ, భారతి నీల భిక్యా ఉన్నారు. అనంతరం దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామానికిచెందిన ఖమ్మంపాటి యాదగిరికి పార్టీ కండువా కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, మండల నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ క్రిష్ణమూరినత, విక్రమ్‌రెడ్డి, సోమయ్య, ప్రవీన్, అర్జున్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## వైద్యం వికటించి మహిళ మృతి

**దేవరుప్పుల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :**
వైద్యం వికటించి మహిళ మృతిచెందిన సంఘటన దేవరుప్పుల మండలం పడమటి తండాలో చోటుచేసుకుంది. దేవరుప్పుల పోలీసుల కథనం మేరకు జాటోతు లక్ష్మీ(28) గత కొన్నిరోజులుగా జ్వరం రాగా అందుబాటులో ఉన్న రామన్నగూడెంలోని ప్రాథమిక చికిత్స కేంద్రం ఆర్ఎంపీ డాక్టర్ భరత్ సోమయ్య వద్ద చికిత్స కొరకు సంప్రదించగా సోమయ్య(ఆర్ఎంపీ) ఇంజక్షన్ వేయగా వికటించింది. దీంతో జాటోతు లక్ష్మీ అపస్మారక స్థితిలోకి వెళ్లగా హుటాహుటిన జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతురాలుకు ఇద్దరు పిల్లలు కుమార్తె సింధు, కుమారుడు చరణ్, భర్త జాటోతు నరేష్ ఉన్నారు. మృతురాలి సొంత గ్రామం పొలకొండ( కడగుట్ట తడా) అని, మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

## వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోతే బీజేపీతోయుద్ధమే

**బచ్చన్నపేట, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :**
ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేస్తూ మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పీ నాయకులు గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఇన్‌చార్జి కర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బచ్చన్నపేట మండల ఇన్‌చార్జి కొంపెల్లి అంబేద్కర్ మాదిగ పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాల్లో బీజేపీ బిల్లుపెట్టాలని డిమాండ్‌చేశారు. లేకపోతే బీజేపీకి తగిన గుణపాఠం చెప్పక తప్పదని వారు హెచ్చరించారు. అల్వాల రాజు, అల్వాల నర్సింగరావు, నల్లశ్రీనివాస్, పాకాల కుమారస్వామి, నల్ల అంజయ్య, తుడుంరాజు, అనిల్, రాజయ్య, అజయ్, బిక్షపతి పాల్గొన్నారు.

# మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి న్యాయం చేయాలని డిమాండ్

**- గంటలపాటు**

**స్తంభించిన రాకపోకలు**

**దేవరుప్పుల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :**
వైద్యం వికటించి మహిళ మృతిచెందగా మహిళ మృతదేహంతో స్థానిక దేవరప్పుల పోలీస్‌స్టేషన్ ముందు బైఠాయించి న్యాయం చేయాలని దమాండ్ చేశారు. స్తానికుల కథనం ప్రకారం జాటోత్ లక్ష్మీకి తీవ్ర జ్వరం రాగా రామన్నగూడెం గ్రామ ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లగా ఇంజక్షన్ వేసే క్రమంలో వికటించి మృతిచెందినట్లు తెలపారు. కుటుంబ సభ్యులు పడమటితండా గ్రామప్రజలు మృతురాలి బంధువులు మృతదేహంతో న్యాయం చేయాలని జనగామ– సూర్యాపేట జతీయ రహదారి దేవరుప్పుల పోలీస్‌స్టేషన్ ముందు దాదాపు నాలుగు గంటలపాటు ధర్నా చేయగా భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. రంగంలోకి దిగిన పోలీసులు నచ్చచెప్పే ప్రయత్నం చేయగా పోలీసులకు మృతురాలి బంధువులకు వాగావదం జరుగగా పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ సంఘటన స్థలానికి చేరుకుని నచ్చచెప్పే ప్రయత్నం
చేయగా మాట మాట పెరిగి పోలీస్‌స్టేషన్ ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.
సీఐ మృతురాలి కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వగా ధర్నాను విరమించడంతో ట్రాఫిక్‌ను అంతరాయం లేకుండా పునరుద్దరించారు.

# ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని రాస్తారోకో

**జనగామ టౌన్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :**
పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం పెట్టాలని డిమాండ్‌చేస్తూజనగామ జిల్లాకేంద్రంలోని వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారిపై ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జనగామ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన గురువారం రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జనగామ జిల్లా ఇన్‌చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణకు మద్దతుతెలిపిన బీజేపీ ప్రభుత్వం సంపూర్ణ మెజారిటీతో కేంద్రంలో అధికారంలో ఉండికూడా ఎందుకు పార్లమెంట్‌లో బిల్లుపెట్టడంలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండునెలల క్రితం ప్రధానమంత్రి వరంగల్‌లో స్వయంగా హామీ



ఇచ్చినా నేటికీ కార్యరూపం దాల్చకపోవడం బాధాకరమన్నారు. ప్రధానమంత్రి ఇచ్చిన మాటకే విలువలేకపోతే ఈ దేశాన్ని పాలించే నైతిక అర్హత బీజేపీకి లేదని అన్నారు. ఇప్పటికీ పార్లమెంట్ సమావేశాలు మొదలై నాలుగు రోజులు కావస్తున్నా ఎస్సీ వర్గీకరణపై ఎలాంటి హామీ ఎలాంటి ప్రకటన లేకపోవడం మాదిగలను తీవ్రంగా కలచివేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తున్న బీజేపీ మీద మాదిగలు రాజకీయ తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. మాదిగల ఓట్లకోసం చేసే కపట రాజకీయాలు ఇకపై సాగవన్నారు. పార్లమెంట్‌లో మహిళ రిజర్వేషన్ పెట్టిన బీజేపీ హామీ ఇచ్చి చేస్తామని చెప్పిన వర్గీకరణ బిల్లును పెట్టకపోవడం ద్రోహం అన్నారు. ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు కొయ్యడ మల్లేశ్, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్, ఎడవల్లి సోమశేఖర్, చెరుపల్లి యాదగిరిస్వామి, నిర్మల భాస్కర్, గువ్వల రవి, గద్దలకిశోర్, కొడిదేటి కుమార్, మచ్చ అబ్బయ్య, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, అల్వాల నర్సింగరావు, సందేన రవీందర్, నలిమెల నాగరాజు, జేరిపోతుల సుధాకర్, అరూరి శ్రీనివాసన, చాడ ఏలియా, శ్రీధర్, రవి, అంబేద్కర్, అంజయ్య, కుమారస్వామి, రాజు, అశోక్, మధు, శ్రావణ్, దయాకర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## గణపతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :**



మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ఎస్సీ కాలనీలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న జనవరి 17వరకు తానే ఎమ్మెల్యేనని, నియోజకవర్గానికి మంజూరైన 3వేల ఇండ్లు అదేవిధంగా 1100 దళితబంధు తాను ఇచ్చి తీరుతానన్నారు. నియోజకవర్గంలో విఘ్నాలు తొలగి శుభాలు కలుగాలని నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. నియోజకవర్గం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని గణేషుని వేడుకున్నారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సర్పంచ్‌లు తాటికొండ సురేష్‌కుమార్, కందుల శ్రీలత శ్రీనివాస్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి ఆకుల కుమార్, మాజీ సర్పంచ్ తాటికాయల పద్మావతి అరుణ్, యూత్‌నాయులు బొంకూరి మహేష్, యూత్‌నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.

## పాడి రైతుకు విజయ డైరీ ఆర్థికసాయం

**దేవరుప్పుల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికిచెందిన చింత చంద్రయ్య(పాడి రైతు) కొన్ని రోజుల క్రితం మరణించగా విజయ డైరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం విజయ డైరీ జనగామ తరుపున వారి కుటుంబంకు వైకుంఠ ధామం ఖర్చుల కింద రూ.5వేలు చెక్కును గురువారం అందించి పాలకేంద్రం కమిటీ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో విజయ డైరీ సూపర్‌వైజర్ నాగరాజు, చైర్మన్ మహ్మద్ గులాం రసూల్, వసూల్ చైర్మన్ బజ్జూరి భిక్షపతి, డైరెక్టర్లు, పడమటిరెడ్డి దుర్గారాజు, మరాఠి స్వామి, మరాటి కొండయ్య, చింత జోజమ్మ, బిళ్ల యాదవరెడ్డి, చింత సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కుల పంపిణీ

**దేవరుప్పుల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :**



పాల కుర్తి మండల కేందం బషారత్ గార్డెన్స్‌లో బీసీ బంధు పథకంలో భాగంగా లబ్ధిదారు లకు రూ. 2.90కోట్ల విలువైన చెక్కులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అందచేశారు. అందులో భాగంగా దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామానికిచెందిన గోరోజు శ్రీనివాస్‌చారి, మర్రిపల్లి వెంకటయ్యలకు పంపిణీ చేయగా లబ్ధిదారులకు చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మహ్మద్ జాకీర్‌హుస్సేన్, పార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరియాదవ్, మాజీ మండల అధ్యక్షుడు మొలుగూరి రమేష్, బీఆర్ఎస్ నాయకుడు పులిపంపుల భాస్కర్ పాల్గొన్నారు.




## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

*భూపాలపల్లి, సెప్టెంబర్21, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలీ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఎలగొండ రాజేంద్రప్రసాద్, ఆద్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ దేవాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణాకాలనీ పరపతి సంఘం అద్యక్షులు భాగవతం బిక్షపతి, ఎలగొండ రాజేంద్రప్రసాద్, కుల పెద్దలు కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశాలి ముద్దుబిడ్డ కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వారు చేసిన నిస్వార్ధ సేవతో తెలంగాణ ఉద్యమంలో ముందుండి తెలంగాణ ప్రజలు కలలు కన్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంను సాధించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా బదిరుల పాఠశాల, అమృత వర్షిణి వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుసుమ క్రిష్ణమోహన్, షేరు కుమారస్వామి, అడ్డగట్ల శ్రీధర్, దాసరి సుదర్శన్, మామిడాల మారయ్య, బోగ సాంబశివరావు, తౌటం అశోక్, మాచర్ల రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆద్వర్యంలో రాస్తారోకో

*భూపాలపల్లి, సెప్టెంబర్20, ప్రభాతవార్త*



పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆద్వర్యంలో గురువారం భూపాలపల్లి వరంగల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రాస్తారోకో చేపట్టగా జాతీయ రహదారి దిగ్బందం కాగా గంట సేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి రాతాకు తరలించారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాస్తారోకో కార్యక్రమంకు ఎంఆర్‌పిఎస్ జిల్లా అద్యక్షుడు బట్టు విజయ్‌కుమార్ అద్యక్షత వహించారు. నాయకులు మేకల రమేష్, గాజుల బిక్షపతి, అంతడుపుల సురేష్, ఇంజపల్లి ప్రవీన్, నేరేళ్ల ఓదెలు, దోర్నాల భరత్, సిలివేరి పవన్, భార్గవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పడ్డ రోడ్డుకు మరమ్మత్తులు చేపించిన ఎస్సై శ్రీనివాసరావు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లోని ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంతలకు ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్‌రావు గురువారం మరమ్మత్తులు చేపించారు. రోడ్డు వేసి మూడు నెలలు కాక ముందే అంబేద్కర్ సంటర్ ప్రధాన కూడలిలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. చాలా రోజులుగా ఆ గుంతల వల్ల వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వాహానదారుల ఇబ్బందులను గుర్తించిన ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ ఇసుక మెటల్ సిమెంటు తీసుకువచ్చి ఇద్దరు వర్కర్లతో గుంతలకు దగ్గరుండి మరమ్మతులు చేపించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*రాయపర్తి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన గారె యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం యువశక్తి యువజన సంఘం నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 11,900 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండే వ్యక్తి అకాల మరణం చెందడం బాధాకరమని సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, యువశక్తి యువజన సంఘం గౌరవ అధ్యక్షులు మాచర్ల పరమేశ్వర్, గారె కుమారస్వామి, గారె వెంకన్న, అధ్యక్షుడు గారె బాబు, ప్రధాన కార్యదర్శి గారె సందీప్, ఉపాధ్యక్షులు గారె మధు, నరేష్, పెద్దలు కొమురయ్య, సంపత్, భాస్కర్, సభ్యులు బాబు, సుమన్, కిరణ్, దయాకర్, ప్రభాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ

*రాయపర్తి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



మండలంలోని తీర్మలాయపల్లి ,రాయపర్తి గ్రామాలలోని కుట్టు శిక్షణ కేంద్రాలలో ఇటీవల కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మూడవ బ్యాచ్ అభ్యర్థులకు గురువారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్‌లను ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాయపర్తి ఎంపీటీసీ ఐత రామ్ చందర్, సర్పంచ్‌లు గజావెల్లి అనంతప్రసాద్, కుక్కల భాస్కర్, భద్రు నాయక్, ఉప సర్పంచ్ గుడి యుగేదర్ రెడ్డి, పార్టీ నాయకులు మైబు రెడ్డి, వసపాక కుమార్, చందు రామ్, యాదగిరి, సీసీలు ట్రైనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

*రాయపర్తి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



పోషకాహారంతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అంగన్వాడీ టీచర్ యాకూబి అన్నారు.గురువారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని అంగన్వాడీ 2 కేంద్రంలో పోషక మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహార లోపాన్ని నివారించి,గర్భవతులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా కనకతార, ఎల్లమ్మ, బుచ్చమ్మ, స్రవంతి, లావణ్య, రమ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధనలో బాపూజీ పాత్ర మరువలేనిది

*పరకాల,ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను,మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడి కొనియాడారు.గురువారం పట్టణంలోని అమరదామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని బస్ డిపో చౌరస్తాలోలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 1969లో తొలి దశ పోరాటంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమ సమయంలో మంత్రి పదవిని సైతం త్యజించిన త్యాగశీలి అని,బాపూజీ తెలంగాణ ఉక్కు మనిషి అని అభివర్ణించారు.

## మహిళా రిజర్వేషన్ లోక్‌సభ ఆమోదంపై హర్షం

*పరకాల,ప్రభాతవార్త*

కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు నూతన పార్లమెంట్‌లో ఆమోదం పొందడంపై పరకాల భాజపా మహిళ నాయకురాలు ఆర్‌పి సంగీత ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.నారీ శక్తి వందన్ అధినియం పేరిట తీసుకొచ్చిన ఈ బిల్లుకు మోదీతో మహిళా రిజర్వేషన్ బిల్లు మోక్షం లభించిందని తెలిపారు.చారిత్రకమైన నిర్ణయాలను నరేంద్రమోడీ తీసుకుంటారని అధికారంలోకి వచ్చినప్పుడే మహిళా బిల్లు అమల్లోకి వస్తుందని ఆశాభావం ఉండేదని అది మోడీ సార్ధకం చేశారని ఆమె పేర్కొన్నారు.రెండు దశాబ్దాలకు పైగా పెండింగ్‌లో బిల్లు మోడీ హయంలోనే సాధ్యమైందని ఈ బిల్లుతో మహిళలు కూడా రాజకీయ రంగంలో ముందు ఉంటారని మహిళా సాధికారత సాధ్యమవుతుందని మహిళా బిల్లు ఆమోదం పొందడం దేశానికే గర్వకారణం అని ఈ బిల్లుకు మోడీ నారిశక్తి అని నామకరణం చేయడం సంతోషమని మహిళల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్దార్ పాపన్న విగ్రహానికి భూమి పూజ

*పరకాల,ప్రభాతవార్త*

పరకాల పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ 370 సంవత్సరాల క్రితమే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని తీసుకొచ్చినటువంటి గొప్ప మహానీయుడు సర్దార్ పాపన్న అనిఆయన త్యాగాన్ని వెలకట్టలేమని ఆయన ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు.పాపన్న చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి ఆయన కట్టించిన కోటలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో గోపా నాయకులు ఆముదాలపెల్లి మల్లేశంగౌడ్, రవికృష్ణగౌడ్,బొనగిరి యాదిగిరిగౌడ్,చిర్ర రాజు, రజినీకాంత్, కుమార్,మున్సిపల్ వైస్ చైర్మన్ జైపాల్‌రెడ్డి,వైస్ ఎంపీపీ చింతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ఒంటరి మహిళలకు ఐటీసీ బంధన్ చేయూత

*అశ్వాపురం,సెప్టెంబర్21,ప్రభాతవార్త.*

మండలంలోని పేద ఒంటరి మహిళలకు చేయూత,వారు స్వంతంగా వ్యాపారాలు చేసుకునేందుకు సారపాకలోని ఐటీసీ బంధన్ సంస్థ గురువారం నాలుగు చక్రాల బండ్లను అందజేసింది.గతవారం ఒక్కొక్కరికి 8500రూపాయలు చెల్లించింది.ఈ సందర్భంగా బంధన్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద ఒంటరి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు బంధన్ చేయూతనిస్తుందని తెలిపారు.ఈ కార యక్రమంలో ఎడిఎస్‌సి సభ్యులు,బ్రాంచ్ సిబ్బంది వేణు,అశోక్,సాయి లబ్దిదారులు పాల్గొన్నారు.

## సాయినాధుని ఆలయంలో అన్నదానం

*అశ్వాపురం,సెప్టెంబర్21,ప్రభాతవార్త.*

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ నలగట్ల సత్యప్రకాష దంపతులు నిర్మించిన షిర్డి సాయినాధుని ఆలయంలో గురువారం అడ్వకేట్ రావిలాల రామారావు,ఫిజిక్స్ లెక్చరర్ రాధానాగిని వారి కుమార్తెలు హిరణ్యశ్రీ,సాయిసంవిత,నేహాశ్రీలచే అన్నదానం కార యక్రమం నిర్వహించారు.ఈ కార యక్రమంలో భక్తులు కాలనీవాసులు అధికసంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సత్యప్రకాష్ మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్న మరియు సహకరిస్తున్న ప్రతిఒక్కరి కుటుంబసభ్యులకు సాయినాధుని ఆశీస్సులు వుండాలని కోరుకుంటున్నానని, ఆలయంలో చేదోడువాదోడుగా సహకరిస్తున్న కమిటిసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార యక్రమంలో ఇసంపల్లి నర్సింహారావు, కృష్ణ,కొమ్ము రాంబాబు,గొల్లపల్లి నరేష్‌కుమార్,గద్దల చైతన్య, ఇసంపల్లి లింగన్న,అశోక్,ఐలపాక వరప్రసాద్ పాల్గొన్నారు.



## మంచినీటిని సరఫరా చేయాలి



*గార్ల, సెప్టెంబర్21 ప్రభాతవార్త:*

గత నాలుగు రోజులుగా మండల కేంద్రంలో నీటిసరఫరా లేక ప్రజలు అల్లాడుతున్న సంబందిత అధికారులు, సర్పంచ్ నిర్లక్ష్యంగా వ్యవహారించడం సరికాదని, వెంటనే ప్రత్యామ్నాయంగా నీటిసరఫరా అందించి నీటికొరతను తీర్చాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, ఐద్వమండల అద్యక్షురాలు అలువాల సత్యవతి డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులుగా నీటిసరఫరా లేక అవస్థలు పడుతున్నామని బయ్యారం వెళ్ళే రహదారి స్థానిక దంపకం బజార్‌లో ఖాళీబిందేలతో మహిళలు రోడ్డుపై బైటాయించి ఆందోళన చేపట్టారు. పరిసర ప్రాంతాలలో బోరుబావి, బావులు లేకపోవడంతో మరింత కటకటతో అల్లాడిపోయామని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారన్నారు. నాలుగు రోజులుగా నీరందించక బాధ్యతారాహిత్యంగా అధికారులు, సర్పంచ్ వ్యవహరించారని, వెంటనే ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని డిమాండ్ చేశారు. గంటపాటుచేసిన ఆందోళనతో రహదారిపై వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం కలగడంతో పోలీసులు అధికారులతో చరవాణిలో మాట్లాడి సర్దిచెప్పి ఆందోళనను విరమింప చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు అలువాల సత్యవతి, ఎన్. పవన్‌కుమార్, ఎస్‌కె బాజీ, మహిళలు లక్ష్మీ, హైమావతి, సత్తెమ్మ, పూలమ్మ, సమ్మయ్య, భాగ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి, తదితరులున్నారు.

## గణపయ్యకు 108రకాల నైవేద్యాలు సమర్పణ



*గార్ల, సెప్టెంబర్21 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని వర్తకసంఘ భవన్‌లో గణేష్‌యువసేనా ఆద్వర్యంలో నిలిపిన గణపయ్య మండపంలో బుధవారం రాత్రి 108రకాల నైవేద్యాలను స్వామివారికి సమర్పించారు. గణేష్ నవరాత్రుల ఉత్స వాలలో భాగంగా 21వ సంవత్స రంలోకి అడుగిన సందర్భంగా గణేష్‌యువసేనా ప్రతియేటా స్వామివారికి నిత్యపూజలు, ప్రత్యేకపూజలను నిష్టగా నిర్వహించడం ఆనవాయితిగా వస్తుంది. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనగా అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు స్వామివారికి పూజలందించి 108రకాల నైవేద్యాలను సమర్పించి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గణేష్‌యువసేనా కమిటి సభ్యులు కాలా విశాల్‌జైన్, పతంగి ప్రవీణ్, కట్టారమేష్, కొదుమూరి రాకేష్, సూత్రపు రాజుయాదవ్, కొండపల్లి కృష్ణ, రాహుల్, పవన్‌కుమార్, భక్తులు, మహిళలు, తదితరులున్నారు.

## సమ్మె విరమించిన ఎస్ఎస్ఏ ఉద్యోగులు



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్21, ప్రభాతవార్త*

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు గత 21రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు విరమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు మహాంకాళి వీరన్న తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయడానికి కొంత సమయం పడుతుందని అప్పటి వరకు మినిమం టైం స్కేల్ అందజేస్తామని హామి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. దీంతో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ జెఏసి నాయకులు రవి, మంజుల, వివిధ మండలాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



*మహబూబాబాద్, సెప్టెంబర్21, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఒక్క బిఆర్ఎస్ పార్టీతోనే అభిసాధ్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని వివేకానంద జంక్షన్ నుండి ఈదులపూసపల్లి రోడ్డు విస్తరణలో భాగంగా అభివృద్ధి పనులను పరిశీలించి సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహబూబాబాద్ మున్సిపాలిటి జిల్లా కేంద్రం కావడంతో పెరిగిన రద్దీ దృష్ట్యా పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు నిర్వహిస్తున్నమని అన్నారు. ఈ పనులకు ఎవరు ఆటంకం కలిగించకుండా అభివృద్ధికి అందరు సహకరించాలన్నారు. రాబోయె ఎన్నికల్లో సిఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధే బిఆర్ఎస్ పార్టీని అగ్రస్థానంలో నిలుపుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, డిఈ ఉపేందర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జన్ధాన్, ఎఈ సురేష్, గోగుల రాజు, డోలి లింగుబాబు, డోలి సత్యనారాయణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం రైల్వే గేటు ఐదు రోజుల మూసివేత

*మహబూబాబాద్, సెప్టెంబర్21, ప్రభాతవార్త*

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని అనంతారం రైల్వేగేటును ఐదు రోజులపాటు మూసివేయడం జరుగుతుందని మహబూబాబాద్ రైల్వేస్టేషన్ మెనేజర్ కనకరాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21 నుండి 25వ తేదీ వరకు మరామత్తు పనుల నిమిత్తం గేటును మూసివేయడం జరుగుతుందన్నారు. అటుగా వెళ్లే ప్రయాణికులు గమనించి ఇతర రహదారులను చూసుకోవాలని ఆయన సూచించారు. తిరిగి 25వ తేదీ సాయంత్రం 5గంటల తర్వాత గేటు ఒపెన్ చేస్తామని ఆయన తెలిపారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా సిద్ది వినాయక పూజలు



*మరిపెడ, సెప్టెంబర్21, ప్రభాతవార్త*

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటి కేంద్రంలో గురువారం ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ రేసు సునిత-సత్తిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఘననాదునికి వేద పండితులు సంతోష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు వార్డుల మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహం పొందారు. శుక్రవారం వినాయక మండపాల వద్ద సాయంత్రం నిర్వహించే కుంకుమపూజలో అధికంగా మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.కరుణాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, డి.వెంకన్న, కరుణాకర్‌రెడ్డి, బి.శ్రీనివాస్, సురేష్, యాదగిరి, రాంబాబు, సత్యనారాయణ, రవికుమార్, నిరంజన్‌రెడ్డి, సల్మాన్, యాదయ్య, భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యెగా పోటీలకు విద్యార్థి ఎంపిక



*మరిపెడ, సెప్టెంబర్21, ప్రభాతవార్త*

తెలంగాణ యెగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యెగాసన పోటీలకు జిల్లాస్థాయిలో మహబూబాబాద్ ఎన్‌టిఆర్ స్టేడియంలో ఆగస్టు 8న నిర్వహించారు. ఈ పోటీలలో మండలకేంద్రంలోని సీతారాంపురం పాఠశాలకు చెందిన 6వ తరగతి చదువుతున్న బి.హరికుమార్ ప్రథమస్థానంలో నిలిచి విజేతగా నిలిచాడు. రాష్ట్ర స్థాయి పోటీలు పిరమిడ్ స్పిరిచువల్ సెంటర్, ఖడ్తల్, హైద్రాబాద్ నందు ఈ నెల 22,23, 24తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తేళ్ల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజకుమారి, సినియర్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్, విజయలక్ష్మి, వెంకటేశ్వర్‌రావు, ఇందిరా, శౌరి, మెరిశీల, వెంకన్న తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించి రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని కోరారు.

## 25న మండల సర్వసభ్య సమావేశం

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్21, ప్రభాతవార్త*

ఈ నెల 25న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశాన్ని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నందున సభ్యులు సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

*ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త21*

మండలంలోని పలు పంచాయితీల్లో డీఎంఎఫ్‌టీ,ఎస్‌డీఎఫ్‌టీ నిధులతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్ల నిర్మాణాల పనులకు ఎమ్మెల్యే హరిప్రియగురువారం శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగ అమె మాట్లాడుతూ,గతంలో ఎన్నడు లేని విధంగ మారుల ఏజేన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేసిన సందర్భాలు లేవన్నారు.కేవలం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాకా ప్రతి ఐదు వందల జనాభ ఉన్న తండాలను,గూడాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు.చిన్న పంచాయతీలు నేడు అభివృద్ధి బాటలో నుడుస్తున్నయన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయచైర్మన్ దిండిగాల రాజేందర్,ఎంపీపీ చీమల నాగరత్నమ్మ,సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డు సభ్యులు,పార్టీ కార్యాకర్తలు.నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడిచదివి ఉన్నతశిఖరాలధిరోహించాలి

**-రూ.98లక్షలతో నిర్మించి పాఠశాలభవనాన్ని ప్రారంభించిన కలెక్టర్-పాల్గొన్న జడ్పీచైర్మన్,కొండబాల,దొండపాటి**

*మధిర,సెప్టెంబర్21ప్రభాతవార్త*

విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న విద్యావకాశాలను తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్ అన్నారు. గురువారం మధిర మండలం ఖమ్మంపాడు గ్రామంలో మన ఊరు-మనబడి కింద రూ.98లక్షలతో నిర్మాణం చేపట్టిన జిల్లాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని సర్పంచ్ దొండపాటంరుక్మిణమ్మ, జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజు, సీడ్స్ కార్పో. చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి వైస్‌చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, డిప్యూటీకలెక్టర్ అభినవ్,డిఇవో సోమశేఖం శర్మలతో కలిసి ఆయన ప్రారంభిం చారు.



పాఠశాలభవనాన్నిపరిశీలించినఆయన సంతృప్తిని వ్యక్తంచేసారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థు లకు మెరుగైన విద్యాభోదనను అందించేం దుకు, ఇందుకు అవసరమైన మౌళికసదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. సిఎం కెసిఆర్ ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రంలో చేపట్టిన మన ఊరు-మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలల నిర్మాణం మౌళికవసతుల కల్పనతో ప్రభుత్వ విద్యారంగ రూపురేఖలు మారాయని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాలకమల్‌రాజ్ అన్నారు. గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో భవననిర్మా ణానికి అవసరమైన స్థలసేకరణకు ఆర్థికచే యూతనిచ్చి ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే చర్యల్లో బాధ్యతను పంచుకోవడంను కలెక్టర్,లింగాల అభినందించారు.

# అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

తొర్రూరు రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



ధనికరాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పులరాష్ట్రంగా మార్చిన ఘనత సిఎం కేసీఆర్‌దే అని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కార్యనిర్వహణ అధ్యక్షుడు మేకల కుమార్‌లు అన్నారు. గురువారం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన విజయభేరి సభలో పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారెంటి పథకాలపై బిఆర్ఎస్ నాయకులు, మంత్రి అవహేళన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 2014 ఎన్నికలకు ముందు సిఎం కేసీఆర్ కల్లబొల్లి మాటలు చెప్పి తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చి ధనిక రాష్టాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులందరికి రుణమాఫీ, కర్ణాటక రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పంటకు మద్ధతుధరతో పాటు రూ.500బోనస్ ఇస్తున్న ఘనత కాంగ్రెస్‌పార్టీకే దక్కుతుందన్నారు. కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతిఒక్కరు సిద్దం కావాలన్నారు. ఈ సమావేశంలో చిత్తలూరి శ్రీనివాస్, గుగులోతు రవి, కందాటి అచ్చిరెడ్డి, భూసాని రాము, మహేందర్, ఉపేందర్, శ్రీనివాస్, రాజు, చరణ్, కిషన్‌రెడ్డి, గిరిధర్, సురేందర్, నరేష్, శ్రీధర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

పెద్దవంగర, సెప్టెంబర్21, ప్రభాతవార్త



మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పాకనాటి సునీల్‌రెడ్డితోపాటు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బిఆర్ఎస్‌కి వచ్చిన వారికి సముచిత స్థానం కల్పించి వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్ఆర్ఐ సునిల్‌రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో సిఎం కేసీఆర్, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులు చేస్తున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకిరాల హరిప్రసాద్, కిషోర్‌రెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, సోమారెడ్డి, విజయపాల్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, వెంకటేశ్వరరెడ్డి, శ్రీరామ్ సుధీర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటంబానికి ఆర్ధికసాయం

తొర్రూరు రూరల్, సెప్టెంబర్21, ప్రభాతవార్త

మండలంలోని మాటేడు గ్రామంలో బిఆర్ఎస్‌సినియర్ నాయకులు సింగారపు యాకయ్య మాతృమూర్తి లచ్చుమ్మ భర్త ఐలయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్ధికసాయం అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, డాక్టర్ సోమేశ్వర్‌రావు, కుర్ర శ్రీనివాస్, జనార్ధన్ రాజు, సముద్రాల శ్రీనివాస్, మహంకాళి అశోక్, కొమురారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తడిపొడి చెత్తపై అవగాహన

తొర్రూరు రూరల్, సెప్టెంబర్21, ప్రభాతవార్త



మండలంలోని మాటేడు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తడి,పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంట్లో తడిచెత్త, పొడిచెత్త వేరుచేసి గార్బేజ్ ఫ్రి ఇండియాగా మార్చాలని మహిళ పొదుపుసంఘం గ్రూపులు అవగాహన కల్పించారు. మహంకాళి అశోక్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేష్, సిసి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## జీవిత బీమా ప్రతి కుటుంబానికి అవసరం

తొర్రూరు రూరల్, సెప్టెంబర్21, ప్రభాతవార్త



జీవిత భీమా ప్రతి కుటుంబానికి అవసరం అని తొర్రూరు జీవిత బీమా సంస్థ బ్రాంచ్ మేనేజర్ నర్సింహ రాములు అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన వంగ బిక్షం జీవిత బీమా స్థానిక ఎజెంట్ శీలం లింగన్నగౌడ్ దగ్గర చేశారు. ఇటీవల దురదృష్టవశాత్తు అతను మరణించగా అతని కుమారుడు యాకన్నకు రూ.1,79,500 ఖాతాకు బదిలీ చేశారు. ఈ కార్యక్రమంలో డెవలప్‌మెంట్ ఆఫీసర్ సివిఎన్ సుబ్రహ్మణ్యం, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భిక్షపతి ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా సదస్సు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

గురువారం ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు ఎం. బిక్షపతి ఆధ్వర్యంలో మండల స్థాయి సంయుక్త కిసాన్ మోర్చా సదస్సు జరిగింది. రైతుల పంటలకు మద్దతు ధరపై పార్లమెంట్‌లో చట్టం చెయ్యాలనే జాతీయ స్థాయి డిమాండ్‌ను రైతులలోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సదస్సులో చర్చ జరిగింది. అనంతరం మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. కమిటీ కన్వీనర్లగా బయ్యారాము అలవాల సీతారామరెడ్డి ఇరుపా సతీష్ జక్కల రాంబాబులను నియమించటం జరిగింది. ఈ సదస్సులో రైతు సంఘం, కూళీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బాధిత కుటుంబానికి ఆర్ధికసాయం

పెద్దవంగర, సెప్టెంబర్21, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ధర్మారపు వీరన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం బహుజన సమాజ్‌పార్టీ మండల అధ్యక్షుడు రాపాక కిరణ్ పూలమాల వేసి నివాళులు అర్పించాడు. అనంతరం కుటుంబానికి ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి బహుజన సమాజ్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాపాక నారాయణ, మల్లేష్, గణేష్, జలగం మల్లేష్, దయాకర్, సందీప్, రవి, సతీష్, యాకయ్య, సోమయ్య, వెంకన్న, శ్రీను, బాలామణి, ఉమ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనీల్

నెల్లికుదురు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని బంజర గ్రామానికి చెందిన ఇరుగు అనీల్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ... కేసముద్రంలో జరిగిన జిల్లా 8వ మహాసభలో జిల్లాలోని వివిద మండలాల నుండి హాజరైన కార్యక్రమంలో తనను పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో నెలకొన్న సమస్యలు నిరుద్యోగం, బయ్యారం ఉక్కు ప్యాక్టరీ, ప్రభుత్వ శాఖల్లో ఖాలిగా ఉన్న ఉద్యోగాలు భర్తి చేయాలని, హాస్టల్లలో నెలకొన్న సమస్యలతోపాటు పలు సమస్యలపై పివైఎల్ ఆధ్వర్యంలో పోరాటం చేయడం జరుగుతుందన్నారు.

## మొదలైన గణేష్ నిమజ్జనం

నెల్లికుదురు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



దండాలయ్య ఉండ్రాలయ్య అంటూ గణపతిని పూజించిన భక్తశ్రేణి వినాయకున్ని నిలబెట్టిన రోజునుండి విఘ్నేశ్వరునికి భక్తిశ్రద్దలతో బజనలు జరిపిన భక్తులు బుధవారం నుండి అదే గణపతికి బైబై చెప్పడం మొదలు పెట్టారు. విడ్కోలు పలికే సందర్భాలల్లో కొందరు డిజేలతో హోరెత్తిస్తుండగా, కొందరు సంప్రదాయ బద్దంగా నిమజ్జనానికై ఏర్పాట్లు చేసుకోగా, బజనలు చప్పట్లతో అయా గ్రామాల్లోని చెరువుల్లోని నిమజ్జనానికి తీసుకెళ్తున్నారు. కాగ మండల కేంద్రంలో సింగారం నాగేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులు దీక్షిత్, లాలసతోపాటు తోట సునిల్‌లు వినాయక నిమజ్జన కార్యక్రమం చేపట్టారు.

# కేయూలో మరో దొరల పాలన




**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వీసీ భవనం ముందు ధర్నా**

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 21 ప్రభాతవార్త :**

కేయూలో అధికారులు మరో దొరల పాలనను కొనసాగిస్తున్నారని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మీశ్రీన్ సుల్తానా, మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ వీసీ భవనం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేయూ పాలకుల తమ సొంత ప్రయోజనాలకోసం గత నెల ఆగస్టు 26నుంచి షార్ట్ టర్మ్ హాలిడేస్ ఇచ్చి యధేచ్ఛగా తమ ఇష్టానుసారంగా వాటిని ఈనెల 18వరకు పెంచారన్నారు. సెలవులు ముగించుకుని వచ్చిన విద్యార్థులను పూర్తి మెస్‌బిల్ బకాయిలను చెల్లించాలని చెల్లిస్తేనే మెస్ కార్డులు రెన్యువల్ చేస్తామని యూనివర్శిటీ అధికారులు ఆదేశాలు జారీచేశారు. ప్రభుత్వం నుంచి వివిధ ఎస్సీ,ఎస్టీబీసీ మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా రావాల్సిన మెస్ బిల్ ఫీజు రానందున యూనివర్శిటీ యాజ మాన్యం ఆ బకాయి ఫీజులను విద్యార్థుల నుంచి వసూలు చేసి దుర్మార్గమైన చర్యకు పాల్పడిం దన్నారు. విశ్వవిద్యాలయ అకాడమిక్ ఇయర్‌కు అనుగుణంగా సరిపోయే బడ్జెట్‌ను ప్రభుత్వం నుంచి తీసుకరావడంలో విఫలమైన యూనివర్శిటీ వీసీ రిజిష్టర్లు ఇప్పుడు ప్రభుత్వం నుంచి విద్యార్థులకు అందని మెస్ బిల్లులను వాళ్లనుంచే దోచుకోవడం హేయమైన చర్య అని, అలాగే గత అకాడమి ఇయర్‌తో పోల్చితే ఈసంవత్సరం మెస్ కార్డు తీసుకోవడానికి డిపాజిట్ చెల్లించాల్సిన రుసుమును 50శాతానికి మించి పెంచడం విద్యార్థులను ఉన్నత విద్యనుంచి దూరం చేయడానికి పన్నిన కుట్ర అని ఆరోపించారు. వెంటనే ఎలాంటి మెస్ బకాయి రుసుము లేకుండా విద్యార్థులందరికి మెస్‌కార్డు రెన్యువల్ చేయాలని అలాగే పెంచిన డిపాజిట్ ఫీజులను గత సంవత్సరం అకాడమిక్ ప్రకారం తగ్గించాలని డిమాండ్‌చేశారు. లేనియెడల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున యూని వర్శిటీలో పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని ఈసందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేయూ సహాయ కార్యదర్శి స్టాలిన్, వరుణ్ సందీప్, రాజ్‌కుమార్, ప్రవళిక, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతకి తొలి అడుగు మహిళా బిల్లు

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :**



మహిళా బిల్లు మొదటిసారి లోక్‌సభలో ఆమోదం పొందడంతో మహిళా సాధికారతకు తొలి అడుగుపడినట్లుగానే భావించాలని అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ అభిప్రాయం వ్యక్తంచేశారు. యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహిళ బిల్లుపై బీఏ మొదటి సంవత్సరం విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమంలో శ్రీధర్‌కుమార్ మాట్లాడుతూ 27ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తరువాత లోక్‌సభలో మహిళ బిల్లు ఆమోదం పొందడంతో భారతదేశ రాజకీయాలలో సరికొత్త చరిత్ర మొదలైనట్లుగా భావించాలని అభిప్రాయపడ్డారు. ఈ మహిళా బిల్లుతో చట్టసభలలో మహిళల ప్రాతినిత్యం ప్రాధాన్యత పెరగడమే కాకుండా మహిళ సమస్యలకు పరిష్కారం దొరకుతుందన్నారు. ఈ బిల్లులో ఓబీసీ సబ్‌కోట కూడా ఉండి ఉంటే మరింత అర్థవంతంగా ఉండేదని అన్నారు. కార్యక్రమానికి సమన్వయ కర్తగా వ్యవహరించిన డాక్టర్ తిరునాహరి శేషు మాట్లాడుతూ మార్గరేట్ తాచర్ ఇందిరగాంధీ ఏజెలా మోర్కల్ లాంటి వారు చట్టసభలలో రాజకీయ పాలనలో తమదైన ముద్రనుసామర్థ్యాన్ని నిరూపించుకున్నారన్నారు. మహిళలు అనేక సందర్భాలలో పురుషులకంటే అత్యంత సమర్థవంతంగా పనిచేసిన సందర్భాలు ఉన్నాయని, చంద్రాయన్ 3లో నారీశక్తి ఏవిధమైన పాత్ర పోషించిందో మహిళా బిల్లుతో రాజకీయాలలో పాలనలో మహిళలకు వచ్చే అవకాశంతో అంతకంటే గొప్ప పాత్రను దేశాభివృద్ధిలో పోషిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. బీఏ మొదటిసంవత్సరానికిచెందిన విద్యార్థినులు రిత్విక, పూజ, రేణుక మహిళా బిల్లుపై తమ అభిప్రాయాలు తెలిపారు.

# కొనసాగుతున్న కాంట్రాక్టు అధ్యాపకుల నిరసన దీక్షలు




**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 21 ప్రభాతవార్త :**

యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులర్ చేయాలని కేయూ అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. గురువారం కేయూలోని పరిపాలన భవనం ముందు నిరసన కార్యక్రమానికి ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ అనేక సంవత్సరాల నుంచి పనిచేసునతన్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ చేశారు. తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్‌జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ గత 139రోజులనుంచి వివిధ రకాలుగా ఆందోళన, పోరాటాలు చేస్తున్నాకానీ ప్రభుత్వం దిగరాకపోవడం మూలంగా గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ టెంట్ వేసి నిరసన తెలియ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి పిలుపునిచ్చారు. యూనివర్శిటీ అధ్యాపకులు డాక్టర్ జరుపుల చందులాల్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పిందని ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్‌చేశారు. ఈరోజు దీక్షలో డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ మధుకర్‌రావు కూర్చోగా కార్యక్రమంలో డాక్టర్ ఆర్డిప్రసాద్, డాక్టర్ దామెరభిక్షపతి, శశిధర్, డాక్టర్ అనిల్‌కుమార్, డా.వీణ, డాక్టర్ టి.నాగయ్య, డాక్టర్ ఉషాకిరణ్‌మై, డాక్టర్ రవికుమార్, డాక్టర్ రమేష్, డా.కవిత, డాక్టర్ రమేష్, డా.ప్రియాకం, డా.సంగీత్‌కుమార్, రేఖ, మంజుల, డా.చంద్రశేఖర్,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ గోశాల ఆధ్వర్యంలో గోవుల పంపిణీ

**రాయపర్తి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని బంధునుపల్లి గ్రామంలో శ్రీ బాలాజీ గోవాల ఆధ్వర్యంలో 10 మంది రైతులకు లేగ దూడలను తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గోసంతతి అంతరించిపోతుందని రైతులు గోవులు పెంచడంలో ఆసక్తి చూపించాలని అన్నారు.రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ మూత్రం ద్వారా సేంద్రియా పద్ధతుల పంట పండించినట్లయితే భూసారం పెరుగుతుందని అన్నారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పెస్టిసైడ్ వాడడం వలన భూసారం దెబ్బతిని అనేకమైన భయంకరమైన వ్యాధుల చేత ప్రజలు ఎంతగానే ఇబ్బంది పడుతున్నారని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో రైతులు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని అన్నారు.ప్రతి ఒక్క కుటుంబం గోవును సాదుకోవడానికి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్ దుర్గం రెజా, సపాతి తల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ దీప్లా నాయక్, గోశాల ప్రతినిధులు, ఎం రాజేష్, గోశాల కార్యదర్శి రవీందర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.






# రాబోయేది బిజెపి ప్రభుత్వమే



**కేసముద్రం రూరల్, సెప్టెంబర్21, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రానుందని గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ జోస్యం చెప్పారు. పల్లెపల్లెకు బిజెపి, గడపగడపకు హుస్సేన్‌నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గురువారం మండలంలోని కల్వల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మోడి పరిపాలన అమోఘం అని మోడి పాలనలో ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కూడా ప్రజలు బిజెపికి అండగా ఉంటే అభివృద్ధిలో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో ఉంటుందన్నారు. కల్వల గ్రామం నుండి వెంకట్రావతండ, గాంధీపురం, నారాయణపురం, వనాల కుంట తండా, బొచ్చు తండ, పీక్లతండలలో యాత్రను కొనసాగించారు. ఆయన వెంట బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు పొదిల నర్సింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామడుగు వెంకటాచారి, కొండ్రెడ్డి వీరారెడ్డి, గొట్ట వెంకన్న, సిద్దార్థరెడ్డి, రేవంత్‌రెడ్డి, సురేందర్, వెంకన్న, రమేష్ తదితరులు ఉన్నారు.

# సద్గురు స్టోన్ క్రషర్‌మిల్లుపై చర్యలు తీసుకుంటాం

**కేసముద్రం రూరల్, సెప్టెంబర్21, ప్రభాతవార్త**

నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సద్గురు స్టోన్ క్రషర్‌మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని రెవెన్యూ మైనింగ్, ఇరిగేషన్ అధికారులు తెలిపారు. మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన యువకుడు జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్‌లో మన్నెకుంట చెరువు ఖబ్జాకు గురైందని పిర్యాదు చేయగా స్పందించిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు గురువారం సర్వే చేశారు. ఎఫ్‌టిఎల్ భాపర్‌జోన్ పరిధిలో కంకర మిల్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫారం, బోర్‌లు ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు గుర్తించారు. వరద కాలువలో బిల్డింగ్ ఉండడంతో కేసముద్రం తహాశీల్దార్‌తో కలసి అధికారుల సమక్షంలో సర్వే చేశారు. విరుద్ధంగా ఉన్న స్టోన్‌క్రషర్‌మిల్లు యాజమాన్యంకు నోటీసులు జారీచేసి వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వాహనాల వేలం ద్వారా రూ.15లక్షలు

**గూడూరు, సెప్టెంబర్21, ప్రభాతవార్త**

గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో గురువారం నిర్వహించిన వాహనాల వేలం ద్వారా రూ.15.06లక్షల ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ సిఐ బిక్షపతి తెలిపారు. ముందుగా ప్రకటించిన ప్రకారం గురువారం ఉదయం ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగాణంలో వాహనాల బహిరంగ వేళం నిర్వహించారు. బెల్లం, గుడుంబా అక్రమ రవాణా చేస్తున్న క్రమంలో నమోదైన వివిధ కేసుల కింద స్వాదీనం చేసుకున్న 20వాహనాలు, ఈ బహిరంగ వేలంలో అమ్ముడుపోయినట్లు సిఐ తెలిపారు. వాహనాల అమ్మకం ద్వారా రూ.12.79లక్షలు జిఎస్టి రూపంలో రూ.2.27లక్షలు ప్రభుత్వానికి ఆదాయంగా లభించిందన్నారు. ఈ వేలంలో గూడూరు, నర్సంపేట, మణుగూరు, హన్మకొండ ప్రాంతాలకు చెందిన సుమారు 100మంది పాల్గొన్నట్లు తెలిపారు. మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.కిరణ్ సమక్షంలో ఈ బహిరంగ వేలం నిర్వహించినట్లు సిఐ బిక్షపతి తెలిపారు.

# డీఏఓ కార్యాలయం ప్రారంభించిన మంత్రులు

## రూ. 5 కోట్లతో భవన నిర్మాణ పనులకు భూమి పూజ



ములుగు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : ములుగు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి లు గురువారం ప్రారంభించారు. అనంతరం జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్‌ను కార్యాలయంలో తన కుర్చిలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామ పంచాయతీ సమీపాన గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల అదనపు భవన నిర్మాణం కోసం రూ. 5 కోట్ల వ్యయంతో భవన నిర్మాణ పనుల కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడీఏ పీఓ అంకిత్, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష రెడ్డి, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా ఎసీ్ప గౌస్ ఆలం, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, ఇంచర్ల సర్పంచ్ మోరె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు రుణమాఫీ పొందేవిధంగా ప్రభుత్వం పనిచేస్తుంది

## జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రైతులు ఎలాంటి ఇబ్బంది పడకూడదని ప్రతీ రైతు రుణమాఫీ పొందేవిధంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య జనగామ కలెక్టర్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్ సంబంధిత అధికారులతో రైతు రుణమాఫీ గురించి సమావేశం ఏర్పాటు చేశ్వారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ రైతు రుణమాఫీ పొందేవిధంగా ప్రభుత్వం పనిచేస్తుందని రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా వారి వారి ఖాతాలో రుణమాఫీ పడేవిధంగా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. ముఖ్యంగా కొద్దిమంది రైతులకు అకౌంట్లో డబ్బులు పడట్లేదని ఇబ్బంది పడుతున్నారని, వారియొక్క సందేహాలను రైతులు ఆయా క్లస్టర్ ఏఈవో వద్దకు వెళ్లి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. రైతులు రుణం తీసుకున్న బ్యాంకులో రైతులకు అకౌంట్ నంబర్ ఉండి ఉంటే ఆ అకౌంట్లో డబ్బులు జమ చేయబడుతాయని, అకౌంట్ క్లోజ్ అయినా మారిపోయినా, ప్రభుత్వమే ఆ రైతులకు ఉన్న ఇతర అకౌంట్లలో రుణమాఫీ డబ్బులు జమచేస్తుందని, ఒకవేళ రుణమాఫీ అయిన రైతు చనిపోతే వారి అసలైన వారసులు బ్యాంక్ మేనేజర్‌ను కలిసి సంబంధిత పత్రాలు సమర్పించవలెనని తెలియచేశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్, బ్యాంక్ అధికారులు, ఎల్‌డీఎం శ్రీధర్ పాల్గొన్నారు.



# వెనుకబడిన కులాలకు సీఎం కేసీఆర్ చేయూత

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : అత్యంత వెనుకబడిన కులాలను ఆదుకుంటున్న చరిత్ర ఘనత సీఎం కేసీఆర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్రపంచాయతీ రాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని బషారత్ గార్డెన్‌లో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన బీసీ కులాల చేతివృత్తుల వారు 290మందికి రూ. 2.90కోట్ల విలువైన ఆర్థికసహాయం చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మంత్రి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కునారిల్లుతున్న కులవృత్తులకు సీఎం కేసీఆర్ జీవం పోశారని ఆయన అన్నారు. తెలంగాణ ఆవిర్భావం తరువాత సీఎం కేసీఆర్ అటు వ్యవసాయాన్ని ఇటు కులవృత్తులను అన్నివిధాల ఆదుకుంటూ వాటికి జీవం పోశారని ఆయన అన్నారు. మన సాంప్రదాయ జీవన విధానాన్ని అనుసరించి మన జీవన ప్రమాణాలు పెరిగే విధంగా పథకాలు అమలుచేస్తూ పరిపాలన సాగిస్తూ ప్రజల గుండెల్లో సీఎం కేసీఆర్ నిలిచిపోయారని ఆయన అన్నారు. నియోజకవర్గం విస్తరించి ఉన్న జనగామ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో బీసీ కులవృత్తుల వారి అభ్యున్నతికి సహకారంగా అందచేస్తున్న ఒక్కో కుటుంబానికి ఒక లక్షరూపాయల చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నయాపైసా తిరిగి ఇవ్వాల్సిన పనిలేకుండా ప్రభుత్వం ఈ సాయం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం నిరంతర ప్రక్రియగా ఈ లక్షరూపాయల ఆర్థిక సహాయాన్ని కొనసాగిస్తుందని ఇప్పుడు రాని వారు బాధపడాల్సిన పనిలేదని త్వరలోనే మిగతా వారికి ఈ ఆర్థికసహాయం అందిస్తామని ఆయన తెలిపారు. మొత్తం 14కులాలకు ఆర్థికసహాయం కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిధారులు పాల్గొన్నారు.





# అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

## ఎన్పీడిసిఎస్ సి.యం.డి అన్నమనేని గోపాల్‌రావు

హన్మకొండ, ప్రభాతవార్త :

అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని ఎన్పీడిసిఎస్ సి.యం.డి అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. గురువారం హన్మకొండ నక్కలగుట్టలోని విద్యుత్ గెస్ట్ హౌజ్‌లో నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ వివిధ అసోషియేషన్స్ సంఘాల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ హన్మకొండ సౌజన్యంతో తలసేమియ వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్పీడిసిఎస్ సి.యం.డి అన్నమనేని గోపాల్‌రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిరక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంత భారీగా తరలివచ్చి విద్యుత్ ఉద్యోగస్తులందరు రక్తన్ని ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

తలసేమియ వ్యాది ముఖ్యంగా చిన్న పిల్లలకు వస్తుందని అని ఇది వారసత్వముగా వచ్చే రక్త రుగ్మత దీనికి రక్తం ఎక్కించడమే చికిత్స అని వారిని ఆదుకోవడానికి రెడ్ క్రాస్ చేస్తున్న కృషి శ్లాఘనీయమన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటేశ్వరరావు, శ్రీపి. గణపతి, సంధ్యారాణి, మోహన్‌రెడ్డి, ఇంచార్జ తిరుపతిరెడ్డి, సదర్‌లాల్, మధుసూదన్, మోహన్‌రావు, కిషన్, వెంకటరమణ, వేణుమాదవ్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భీమునిపాదం వద్ద అటవీశాఖ ఉన్నతస్థాయి సమావేశం



గూడూరు, సెప్టెంబర్21, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ అటవీప్రాంతంలో ఉన్న భీమునిపాదం ప్రాంతం గురువారం అటవీ అధికారుల ఉన్నతస్థాయి సమావేశానికి వేదికగా మారింది. అటవీశాఖ ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్, ఎస్పిలతో పాటు వివిధ శాఖల అధికారులతో ఈ సమావేశం నిర్వహించారు. అటవీ మరియు వణ్యప్రాణి సంరక్షణ జిల్లాస్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. దీనికి సంబందించి జిల్లాలో హక్కుపత్రాలు ఇచ్చిన తర్వాత మిగిలిన అటవీ భూమికి, హక్కుపత్రాలు పొందని భూములకు మద్యన ఉపాధి హామి పథకం కింద కందకాలు త్రవ్వాలని, ఇప్పటి నుండి ఏ గ్రామానికి చెందిన వారు కూడా వ్యవసాయ సాగు కొరకు అడవులు నరుకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విది నిర్వహణ పరంగా అటవీ అధికారులకు, ఉద్యోగులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే పోలీస్, రెవెన్యూశాఖల వారు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందించాలని ఈ సమీక్షా సమావేశంలో నిర్వహించారు. అడవులు, వణ్యప్రాణుల సంరక్షణలో అన్ని ప్రభుత్వ శాఖలు అటవీశాఖకు సహకరించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని పది అటవీ మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారలు, జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా ఎస్పి చంద్రమోహన్, జెడ్పి సీఈవో, పిడి, ఆర్డివోలు, ఎఫ్‌డివోలు, ఎంపిడివోలు, తహశీల్దార్లు, ఎఫ్‌ఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

## సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



మంగపేట సెప్టెంబర్21, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండే కార్మికులు సమ్మెబాట పట్టారు. తమ సమస్యలు, డిమాండ్‌లు పరిష్కరించే వరకు పాఠశాలల్లో భోజనం వండేది లేదని విధులకు హాజరు అయ్యేది లేదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. నేటి నుండి మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేది లేదని తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె చేయనున్నట్లు మధ్యాహ్న భోజన పథక సంఘం వారు గురువారం తహశీల్దార్ వీరస్వామికి ఆయన కార్యాలయంలో సమ్మె నోటీసును అందజేశారు. సంఘం నాయకులు పర్వీన్ మాట్లాడుతూ ప్రభుత్వం నెలకు రూపాయలు 1వెయ్యి గౌరవ వేతనం ఇస్తూ తమ శ్రమను దోపిడి చేస్తుందని సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో విధ్యార్థులకు వంట వండే తమకు నెల నెలా మధ్యాహ్న భోజనంకు సంబంధించిన బిల్లులు ఇవ్వక పోవడంతో వంట నిర్వాహణకు మహిళా సంఘాల సభ్యులు అప్పుల పాలవుతున్నారని చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి కట్టలేని పరిస్థితి నెలకొందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఆంధోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

